నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 30.5⁰
కనిష్ఠం 15.0⁰

వనపర్తి

ఆదివారం 7, జనవరి 2018 ntnews.com ntwanparthy.com పేజీలు : 16

- ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే మొదటి ఏసీ బస్సు
- వనపర్తి నుంచి కొత్తకోట మీదుగా హైదరాబాద్‌కు..
- త్వరలో తీర్థయాత్రలకు మరో బస్సు మంజూరు
- రవాణా శాఖ మంత్రి మహేందర్‌కు కృతజ్ఞతలు
- బస్సును ప్రారంభించిన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే చిన్నారెడ్డి

16




బస్సును నడుపుతున్న నిరంజన్‌రెడ్డి

సౌకర్యం కోసమే ఏసీ బస్సు

"కార్యేషు దాసీ.. కరణేషు మంత్రి.. భోజ్యేషు మాత.. శయనేషు రంభ.. అపురూప మైనదమ్మ ఆడ జన్మ.. ఆ జన్మకు ప్రతిరూపం ఇల్లాలమ్మా.. మగవాడి బతుకులో.. సగపాలు తన దిగా.. జీవితం అంకితం చేయగా..." అంటూ జీవితాంతం తోడుండే భార్య గురించి అద్భుతంగా కీర్తించాడో కవి. కానీ.. కొందరి ప్రవర్తన సభ్య సమాజానికే తలనొప్పులు తెస్తున్నది. పవిత్రమైన తాళి బంధాన్ని ఎగతాళి చేస్తున్నది. పండంటి కాపురాన్ని అక్రమ సంబంధాలతో కూల్చి వేసుకుంటు న్నారు. కట్టుకున్న భర్తను నిర్దాక్షిణ్యంగా కడతేరుస్తున్నారు. రక్తం పంచుకుని పుట్టిన పిల్లలను అనాథలుగా మారుస్తున్నారు. తెలిసీ.. తెలియని వయస్సులో అమ్మానాన్నకు దూరమై చిన్నా రులు ఏం తెలియని పసితనంలో ఆగమాగం అవుతున్నారు.

- నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ



సెంటర్ స్ప్రెడ్‌లో..

ఎగతాళి

- తాళి బంధం తెంపుకుంటున్నారు
- కుటుంబాల్లో చిచ్చు పెడుతున్న అక్రమ సంబంధాలు
- కట్టుకున్నోన్ని.. కన్నోళ్లను వదిలి అఘాయిత్యాలు..
- చిరు ప్రాయంలోనే చిన్నారులపై ప్రభావం
- మొన్న స్వాతి.. నిన్న జ్యోతి..
- హత్యల్లో సినిమాల ప్రభావం



అంకాయపల్లిలో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడుతున్న జేసీ

తప్పులకు తావుండొద్దు

- వేగవంతంగా భూ రికార్డుల ప్రక్షాళన
- ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్న అధికారులు
- తప్పులు ఉంటే వెంటనే సరిచూసుకోండి
- పూర్తైన గ్రామాల్లో మళ్లీ గ్రామసభలు
- నెలాఖరులోగా రైతులకు కొత్త పాస్ పుస్తకాలు
- జాయింట్ కలెక్టర్ నిరంజన్‌రావు

16

యువత చేతుల్లోనే..

దేశ భవిష్యత్తు

- ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి
- సింగిరెడ్డి సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరిన చెన్నారం యువకులు

16



పార్టీలో చేరిన వారితో నిరంజన్‌రెడ్డి



చెల్లాచెదురుగా పడిన బీరువాలోని వస్తువులు

కలకలం రేపుతున్న..

వరుస దొంగతనాలు

03

- సాయినగర్ కాలనీలో మూడు ఇళ్లల్లో 15 తులాల బంగారం, రూ.2.60 లక్షల చోరీ
- భయాందోళనలో జిల్లా కేంద్రంలోని ప్రజలు

28 నుంచి పల్స్ పోలియో

- మూడు రోజుల పాటు చుక్కల పంపిణీ
- ఉదయం 7 నుంచి సాయంత్రం 5 వరకు అందుబాటులో..
- డీఎంహెచ్‌వో శ్రీనివాసులు

03

Endowment policy

- It runs only for a limited period or up to a particular is the policy money becomes due at the end of the period ossified in the policy any case however the accused dies before the specified time the policy money is paid at the time of death the Premium have to be paid till the date of maturity the timer time when the policy becomes payable this type of life policy convince the advantages of investment for old age with that of protection for the accused family in the event of his premature death under pure endowment policy the policy money becomes payable only if I should services the endowment terms if he died before the endowment I'm nothing is payable.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

What are the merits of road transport?



K. NARESH GOUD
COMMERCE
Sr. FACULTY
HYDERABAD
9542564256



INTER SPECIAL Sr. COMMERCE

Powers and functions of IRDA

1. Protection of interest of policyholders in matters concerning assigning a policy nomination by policyholders insurable interest settlement of Insurance claim surrender value of policy and other terms and conditions of contract of insurance.
2. Specifying the request qualifications and practical training for insurance intermediate or agents.
3. Specifying the code of conduct for surveyors and loss assessors.
4. Promoting efficient in the conduct of insurance business.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a sports club Naziabad.**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To	15000	By Land	10000
Subscriptions	50000	By Building	40000
To Donations	10000	By Furniture	10000
To Legacies	5000	By Sports	5000
To Entrance	3000	material	6000
Fee	17000	By Sports	
To Life	5000	expenditure	4000
membership fee	500	By General	28000
To Sports		expenses and	
income		maintenance	
To Sundries		By Balance c/d	
To Sale of old			
newspapers	105000		105000

Additional information:

1. Capitalize 50% of the donations, legacies, entrance fee and life membership fee.
2. Subscriptions still outstanding amount to 5000.
3. Depreciate sports material by 10%.

Income and expenditure a/c

Expenditure	AMT	income	AMT
To General expenses	1000	By Subscriptions	20000
	6000	(15000+5000)	25000
To Sports expenditure	4000	By Donations 50%	5000
To Ground expenses and maintenance	500	To Legacies 50%	1500
			2500
To Sports material depreciation	63500	To Life membership fee50%	17000
5000X10/100		To Entrance fee 50%	5000
		By Sports income	500
To Surplus		By Sundries	
	76500	By Sale of old newspapers	76500

5. Promoting and regulating professional organisations connected with the insurance free insurance business leveling fee and other charges for carrying out the purposes of IRDA Act.
6. Calling for information from undertaking inspection of conducting enquiries and litigations including audit of Insurers, insurance intermediates and other organisations connected with the insurance business.
7. Regulating investment of funds by insurance companies regulating maintenance of margin of solvency.
8. Adjudication of disputes between insurers and intermediaries or insurance intermediaries.
9. Supervising The functioning of the trash advisory committee.
10. Exercising search other powers as may be prescribed.

- **What are the merits and demerits of road transport?**
This is the ancient form of transport event today it remains the commonest form of transport

Merits

1. **Cheapness**
   - All forms of animal driven and man and motor driven transport are cheaper compared to the other forms on account of less maintenance expenses of the way the lying and maintenance expenses roads are the responsibility of the state.
2. **Safety**
   - Damage due to the handling of goods to lessen this form of transport.
3. **Flexibility**
   - Disadvantages could be climate only by road transport it may go near to near place of loading and delivery the goods at the place of use that to do services is one of the most attractive feature of road transport.

Demerits

1. **Irregular operation**
   - Most of the transporting System Operating on road or not coordinated therefore they play according to their convenience.
2. **Limited carrying capacity**
   - Limited load carrying capacity is one of the drawbacks of road transport there is a limit beyond which they cannot carry.
3. **Slow speed**
   - Speech is an Essential elements in marketing of goods and services especially in the present day comparative market the rule of first come first succeed applies.
4. **Rates**
   - The rate structure is obtained oscillating in character hence it creates problems for companies that consider permanency of physical distribution cost a Prestige.

Mixed policy

- It is also known as time and voyage policy is Dev sheets to ensure the object matter on a particular voyage for a specific period of time is it may be insured for you voyage between Chennai to Tokyo for a period of 6 months under a mixed policy.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a Sri kala nilayam medak as on 31/03/2015**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To	4000	By Salaries	3000
Subscriptions		By	
To	2080	Entertainment	1600
Entertainment	120	expenses	600
receipts		By General	2000
To Sale of old		expenses	1400
furniture		By Investments	600
(Book value :	3000	By Printing	600
200)		By Furniture	
To Donations		By Balance c/d	
	9800		9800

Additional information:

1. Outstanding salaries 500.
2. Subscriptions still outstanding amount to 500.
3. Depreciate Furniture by 10%.

Income and expenditure a/c

Expenditure	amt	income	amt
To Salaries (3000+500)	3500	By Subscriptions (4000+1000)	5000
To Entertainment expenses	1600		2080
		By Entertainment receipts	160
To General expenses	600	By Deficit	
To printing	1400		
To DEP on furniture (600X10/100)	60		
To loss of old furniture sold(200-120)	80		
	7240		7240



మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నిరంజన్‌రెడ్డి

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నిరంజన్‌రెడ్డి

శ్రీరంగాపూర్ : విద్యుత్ షాక్‌తో గురువారం హైదరాబాద్‌లో మృతి చెందిన పసుల కృష్ణయ్య కుటుంబ సభ్యులను శనివారం ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి పరామర్శించారు. హైదరాబాద్ బంజారాహిల్స్ డివిజన్‌లోని ఎల్లారెడ్డిగూడ విద్యుత్ శాఖలో ఎఫ్‌వోసీ(ఆర్టిషన్ గ్రేడ్-2)గా విధులు నిర్వహిస్తూన్న శ్రీరంగాపూర్ వాసి పసుల కృష్ణయ్య(34) గురువారం సాయంత్రం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందగా, శుక్రవారం స్వగ్రామమైన శ్రీరంగాపూర్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న నిరంజన్‌రెడ్డి శనివారం శ్రీరంగాపూర్ చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి బాధిత కుటుంబానికి అన్నివిధాలుగా వారిని ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. మృతి చెందిన కృష్ణయ్యకు టీఆర్‌ఎస్ పార్టీలో సభ్యత్వం ఉందని రూ.2లక్షల బీమా వర్తిస్తుందని త్వరలో కుటుంబ సభ్యులకు చెక్కును అందజేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొదండ రాంరెడ్డి, నాయకులు పృథ్వీరాజు, జలీల్, మూర్తి పాల్గొన్నారు.

అమ్మవారికి లక్ష్మీహారం బహూకరణ

కొత్తకోట : పట్టణ కేంద్రానికి చెందిన పోగాకు శైలజమ్మ వారి కుమారులు మహేష్, ప్రసాద్, అనిల్ కుమార్‌లు శనివారం అంబ భవానీ మాతకు 55 గ్రాముల బంగారాన్ని బహూకరించారు. ఆలయాభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తూ అమ్మవారికి ప్రత్యేక అలంకణగా రూ.లక్షా65వేలు వెచ్చించి లక్ష్మీహారాన్ని సిద్ధంచేసి కానుకగా ఇచ్చారు.



అమ్మవారికి లక్ష్మీహారాన్ని బహూకరిస్తున్న దృశ్యం

గాయపడిన జింకను పోలీసులకు అప్పజెప్పిన యువకులు

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : పట్టణం శివారులోని పద్మావతి గార్డెన్స్ కంచెలో ఓ జింక ఇరుక్కొని గాయపడింది. గుర్తించిన పిన్నెంచెర్ల గ్రామ యువకులు జింకను ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌లో అప్పజెప్పారు. ఎస్‌ఐ సీహెచ్. రాజు స్థానిక వెటర్నరీ సిబ్బంది మహమ్మద్‌ను రప్పించి గాయపడిన జింకకు చికిత్సను చేయించారు. చికిత్స అనంతరం అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చి జింకను వారికి అప్పజెప్పారు. కొత్తకోట ఫారెస్ట్ అధికారులు జింకను తీసుకెళ్లారు.



గాయపడిన జింకను పోలీసులకు అప్పగిస్తున్న యువకులు

28నుంచి పల్స్ పోలియో

వనపర్తి వైద్యం : ఈ నెల 28, 29, 30న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో మెడికల్ ఆఫీసర్ రాఘువేందర్ పాటేల్ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు హెల్త్ సూపర్‌వేజర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ అప్పుడే జన్మించిన శిశువు నుంచి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేయించాలన్నారు. ఈనెల 28న వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బూత్‌ల వద్ద, 29న ఇంటింటికి వెళ్లి చిన్నారులకు చుక్కలు వేయలని, 30న మిగిలిన వారిని గుర్తించి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పల్స్ పోలియో వేయించాలని డీఎంహెచ్‌వో సూచించారు. బూత్‌ల వద్ద ఒక అంగన్‌వాడీ టీచర్, ఆశ కార్యకర్త, ఏఎన్‌ఎం, ఎన్‌సీసీ విద్యార్థి ఉంటారని ఆయన తెలిపారు. జిల్లాలో మూడు రోజులు పాటు ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండాలని డీఎంహెచ్‌వో సూచించారు. ఈ సదస్సులో డీఐవో జె. శ్రీనివాసలు, ఎస్‌వో కొమలయ్య, హెచ్‌ఈ జె. మద్దిలేటి, హెల్త్ సూపర్‌వేజరులు నరసింహరావు, రవీందర్‌గౌడ్, సంతోషమ్మ, ప్రకాష్, మహేష్, సత్యమ్మ పాల్గొన్నారు.

నేషనల్ హెల్త్ మిషన్ రివ్యూ మీటింగ్

జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలోని నేషనల్ హెల్త్ మిషన్ అధికారి నాగరాజు ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు రివ్యూ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ జననీ సురక్ష యోజన, జననీ శిశు సంక్షేమ కార్యక్రమం సంవత్సర కాలంలో జరిగిన వాటిపై రివ్యూ మీటింగ్‌లో మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, అకౌంట్ ఇన్‌చార్జిలకు క్యాష్ బుక్ ఏ విధంగా రాయలి, పబ్లిక్ ఫైనాన్షియల్ సిస్టమ్ ను ఏవిధంగా ముందుకు తీసుకెళ్లాలి అనే అంశంపై వివరించారు. కార్యక్రమంలో నుస్రత్ అలీ, వెంకటేష్, రఘు, రవి, శ్రీను, చంద్రయ్య ఉన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరం

- జిల్లా స్పోర్ట్స్ కార్యదర్శి కళ్యాణ్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న కళ్యాణ్‌గౌడ్

కొత్తకోట : విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని వనపర్తి జిల్లా స్పోర్ట్స్ కార్యదర్శి కళ్యాణ్‌గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని విలియంకొండ రాజబహుదుర్ వెంకట్రాంరెడ్డి మోడల్ హైస్కూల్‌ను సందర్శించి మేనేజ్‌మెంట్ అందజేసిన క్రీడ సామగ్రిని ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాలమైన క్రీడా మైదానాలు కలిగివుండి ఆడుకోవడానికి కావాల్సిన సమయంతో పాటు ఆట వస్తువులు అందించడానికి బలమైన సొసైటీ కలిగివున్న మీరు అదృష్టవంతులని విద్యార్థులకు చెప్పారు. మీకు కావాల్సిన సమాచారంతో పాటు అవసరమైన కోచ్‌లను పంపించే బాధ్యత తీసుకుంటానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాంరెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులకు తగినంత సహకారం, ప్రొత్సహంతో పాటు కావాల్సినంత నైపుణ్యాన్ని కోచ్‌ల ద్వారా ఇప్పించాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ కార్యదర్శి సుదీర్‌కుమార్, ఫిజికల్ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి, పీఈటీ నందకిశోర్, పాఠశాల మేనేజర్ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఎన్. భీమిరెడ్డి, తండ్రి: లేట్ ఎన్. రామిరెడ్డి వయసు సుమారు : 71 సం॥లు, వృత్తి: రిటైర్డ్ ఎంప్లాయి (APCPDCL), నివాసం:జింకలపల్లి గ్రామం, రెవిన్యూ కొండెయిర్ గ్రామం, ఇటిక్యాల మండలం, ప్రస్తుతం జోగులాంబ గద్వాల జిల్లా, గతంలో మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, ప్రస్తుత నివాసం: ప్లాట్ నం. 17A, ఇ.నం. 13-1-103/A, మోతినగర్, మేడ్చల్ జిల్లా, గతంలో రంగారెడ్డి జిల్లా, పిన్‌కోడ్-500018, ప్రస్తుతం జోగులాంబ గద్వాల్ జిల్లా గతంలో మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, ఇటిక్యాల మండలం, రెవిన్యూ కొండెయిర్ గ్రామం, జింకలపల్లి గ్రామం వద్ద గల సర్వే నం. 461/B1 నందు తన పూర్వీకులకు చెందిన ఆస్తి అనగా ఎకరాలు 5-39 గుంటల విస్తీర్ణంలో గల భూమికి వాస్తవ యజమాని మరియు స్వాధీనతాదారు అయి ఉన్నారు. సదరు ఆస్తి అతనికి తన తండ్రి లేట్ ఎన్. రామిరెడ్డి ద్వారా సంక్రమించినది. కానీ నా క్లయింట్‌కు తెలియకుండా నా క్లయింట్ల పెద్ద సోదరుడు అయిన లేట్ ఎన్. సంజీవరెడ్డి యొక్క భార్య **శ్రీమతి ఎన్. నారాయణమ్మ** పేరిట సదరు ఆస్తి తప్పుగా రాయించుకోవడం జరిగింది. ఇటీవల నా క్లయింట్, జరిగిన సదరు తప్పును సరిదిద్దుటకు రెవెన్యూ అధికారులను ఆశ్రయించడం జరిగింది మరియు సదరు విషయం పెండింగ్‌లో ఉంది. కానీ **శ్రీమతి ఎన్. నారాయణమ్మ** రెవిన్యూ రికార్డుల నందు చెయ్యబడిన తప్పు ఎంట్రీలను అవకాశంగా తీసుకుని అక్రమ కార్యకలాపాలకు అనగా నా క్లయింట్‌కు తెలియకుండా పైన వివరించబడిన నా క్లయింట్లకు చెందిన ఆస్తిని థర్డ్ పార్టీలు పేరిట రిజిస్టర్ చెయ్యబడని విక్రయ/తనఖా ఒప్పందాల్ని ఎగ్జిక్యూట్ చేస్తోందని ఇటీవల నా క్లయింట్‌కు తెలిసింది. కావున **శ్రీమతి ఎన్. నారాయణమ్మ** అను పై సదరు మహిళ నా క్లయింట్ ఆమోదం లేకుండా మరియు తన అక్రమ లాభాల కొరకు నా క్లయింట్‌ను మోసగించాలనే ఉద్దేశంతో పై సదరు ఆస్తిని అన్యాక్రాంతం చెయ్యాలని ప్రయత్నిస్తోందని ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజెయ్యనైనది. కావున పై సదరు ఆస్తికి సంబంధించి **శ్రీమతి ఎన్. నారాయణమ్మ**తో ఎటువంటి లావాదేవీల నందు ప్రవేశించరాదు. నా క్లయింట్, లేట్ ఎన్. రామిరెడ్డి యొక్క చట్టబద్ధమైన వారసుడు కావున మరియు **శ్రీమతి ఎన్ నారాయణమ్మ** థర్డ్ పార్టీల పేరిట డాక్యుమెంట్ల నిర్వహణ కొరకు సదరు ఆస్తిపై నా క్లయింట్ ఆమోదం లేకుండా ఏ విధమైన హక్కులు/టైటిల్స్/ఆసక్తిని కలిగి లేదు.

ఇ. శ్రీమంత్ రెడ్డి, యం. శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులు,
ఎట్: ఇ.నం. 13-2-5/1, కబీర్‌నగర్ బస్టాప్, మోతినగర్,
రంగారెడ్డి జిల్లా. సెల్: 9885413270.

కలకలం రేపుతున్న.. వరుస దొంగతనాలు

- సాయినగర్ కాలనీలో మూడు ఇళ్లల్లో 15 తులాల బంగారం చోరీ
- రూ.2.60 లక్షల నగదును ఎత్తుకెళ్లిన దొంగలు
- భయాందోళనలో పట్టణ ప్రజలు

వనపర్తి క్రైం : జిల్లా కేంద్రంలో వరుస దొంగతనాలు కలకలం రేపుతున్నాయి. రెండు రోజులు వరుసగా జరుగుతున్న చోరీలు స్థానికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. జిల్లా కేంద్రంలోని సాయినగర్ కాలనీలో నివాసం ఉంటున్న రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ కొండయ్య ఇంటికి తాళం వేసి ఆరోగ్యం బాగాలేక హైదరాబాద్‌కు వెళ్లాడు. గమనించిన దొంగలు శుక్రవారం రాత్రి తాళాలు పగులగొట్టి ఇంట్లో ఉన్న 15 తులాల బంగారం, రూ.2లక్షల60వేల నగదును దోచుకెళ్లారు. అలాగే పక్కనే ఉన్న భారతమ్మ, విలేకరి నాగేష్ ఇంట్లో చోరీకి ప్రయత్నించగా వారు మేలుకోవడంతో దొంగలు పరారయ్యారు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ నాగశేఖర్ రెడ్డి బాధితుల ఫిర్యాదు మేరకు ఫిర్యాదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. గత వారం రోజుల్లోనే వరుసగా మూడు దొంగతనాలు జరగడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మొన్న లక్ష్మీనరసింహకాలనీ, నిన్న రాంనగర్‌కాలనీ, నేడు సాయినగర్ కాలనీల్లో వరుసగా చోరీలు జరుగుతుండడంతో కంటి మీద కునుకు లేకుండాపోతున్నది.

అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి

అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ రోహిణీ ప్రియదర్శిని శనివారం ప్రకటనలో తెలిపారు. మహ్మద్ ఖలీల్, శివ, మహ్మద్ సర్వర్‌లు కొంతకాలంగా ముఖ్యమైన పట్టణాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. తాళం వేసిన ఇళ్లను గుర్తించి, పగలంతా రెక్కీ నిర్వహించి రాత్రి వేళల్లో దొంగతనాలు చేస్తున్నారన్నారు. అనుమానాస్పదంగా వ్యక్తులు కనబడితే వనపర్తి సీఐ 9440795721, కొత్తకోట సీఐ 9440795726, ఆత్మకూర్ సీఐ 944095737, వనపర్తి పోలీస్ కంట్రోల్ రూం నెం.08545-233331ఫోన్ నెంబర్‌కు సమాచారం ఇచ్చి సహకరించాలని పేర్కొన్నారు.



దొంగలు పడిన కోండన్న ఇళ్లు

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

వీపనగండ్ల: టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ భవనంలో మండల విద్యాధికారి జంగిరెడి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భగా టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి. కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను అమలుచేసి, పదోన్నతలు క ల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంలు శైలజ, రమాకాంత్ మండల అధ్యక్ష, కార్యదర్శులు శివుడు, నారాయణ ఉపాధ్యాయులు చందు, గోవిందు, కృష్ణ, నరసింహ, గీతాంజలి, పార్వతి, కమలమ్మ, గౌషియాబేగం పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

చిన్నంబావిలో..

చిన్నంబావి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం టీఎస్ యూటీఎఫ్ 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహసీల్దార్ నదిమ్‌ఆహ్మద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించి వారు చదువుకోడానికి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభత్వు పాఠశాలలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు మంచి ర్యాంకులు వచ్చేటట్లు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేందర్, వీఆర్‌వో కురుమూర్తి, కృష్ణయ్య, టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేష్, యూటీఎఫ్ మండలాధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, జితెందర్, కాశన్న, పాండురంగయ్య, నర్సింహ్మలు, చెన్నయ్య, జగన్, వెంకటేష్, మూర్తి, మల్లేష్, షఫీ పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరణ దృశ్యం

ఎస్సీవర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

పాన్‌గల్: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గంధం లక్ష్మయ్య, నర్సింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ బిల్లు అమలు విషయంలో అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి అమలు అయ్యేటట్లు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం మందకృష్ణపై పెట్టిన కేసులను ఉపసంవరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సన్నయ్య, ఆదిస్వామి తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

రైతు సమన్వయ సమితులు భేష్

- రైతురత్న పురస్కార గ్రహీత ఆంజనేయులుసాగర్



సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు సాగర్

పెబ్బేరు రూరల్: దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులను సంఘటితం చేసేందుకు తెలంగాణ సర్కారు రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేయడం హర్షణీయమని ఉత్తమరైతు, రైతురత్న పురస్కార గ్రహీత ఆర్‌బి ఆంజనేయులుసాగర్ అన్నారు. పంటల పెట్టుబడుల నుంచి గిట్టుబాటు ధరల వరకు రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం దూరదృష్టితో చరిత్రలో నిలిచిపోయే నిర్ణయం తీసుకున్నదని ఆయన చెప్పారు. ఇటీవల హైదరాబాదులో వ్యవసాయమంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి, నీటిపారుదల శాఖా మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా రైతురత్న అవార్డు అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం పెబ్బేరు మండలం రంగాపురంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు సాగర్ మాట్లాడుతూ రైతే రాజు అన్న నానుడిని నిజం చేస్తూ రైతు సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం తీసుకుంటున్న పలు చర్యలు అభినందనీయమన్నారు. ఇదే సమయంలో రైతులు తాము పండించిన పంటను నిలువ చేసుకొనేందుకుగాను రైతు సమన్వయ సమితుల ఆధ్వర్యంలో ప్రతి మండల కేంద్రంలో కోల్డుస్టోరేజీలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇతర దేశాల నుంచి పంట ఉత్పత్తులు మనదేశానికి దిగుమతి అవుతుండటం వల్ల మన పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదని, ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం విదేశీ ఉత్పత్తలను నిలుపుదల చేయాలంటూ కేంద్రానికి లేఖ రాయాలని ఆయన సూచించారు. విపత్తుల మూలంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకొనేందుకు కార్పొరేట్ సంస్థలు ముందుకు వచ్చేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల ఆత్మహత్యలు లేని వ్యవసాయాన్ని కొనసాగించాలని, దేశభద్రతలోపాలు పంచుకుంటున్న జవాన్‌లతో సమానంగా దేశానికి ఆహారాన్ని అందిస్తున్న రైతులను పరిగణించాలని చెప్పారు. సమీకృత వ్యవసాయానికి సంబంధించి తనకు ఈ పురస్కారం లభించిందని ఆంజనేయులు సాగర్ వివరించారు.

భూ రికార్డుల ప్రక్షాళ నలో గ్రామసభలు



గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్

చిన్నంబావి : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన భూ సమగ్ర సర్వే మండలంలోని అన్ని గ్రామాల్లో భూ ప్రక్షాళణ పూర్తయిన మండలంలోని సోలీపూర్ గ్రామంలో శనివారం రెవె న్యూ అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నదిమ్ ఆహ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వం గత రెండు నెలల నుంచి చేపట్టిన భూ సమగ్ర సర్వే అన్ని గ్రామాల్లో పూర్తయిందని, పూర్తయిన గ్రామాల్లో పహాణి, 1బి రికార్డులను గ్రామసభ ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ వద్ద ప్రజలకు వివరిస్తూ గ్రామాల్లో పహాణి, 1 బి రికార్డులను 10 రోజులు ఉంచడం జరుగుతుందని, ఆ పది రోజులలోపు ప్రజలు, రైతులకు ఏమైనా అనుమానాలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి సరి చేయడం జరుగుతుందని తహసీల్దార్ తెలిపారు. ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ పూర్తయిన వెంటనే మరో రెండు గ్రామాల్లో గ్రామసభ ఏర్పాటు చేసి 1బి పహాణి రికార్డులను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగేంద్రం, పంచాయతీ కార్యదర్శి మల్లయ్య, వీఆర్‌ఏ మధు, వెంకటేశ్వర్లు, రైతులు నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహదూర్‌గూడెంలో ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల శిబిరం ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఎల్. ప్రకాశ్

పాన్‌గల్: జాతీయ సేవాపథకం యూనిట్ ఆధ్వర్యం లో మండలంలోని బహుదూర్‌గూడెం గ్రామంలో శనివారం శీతాకాల శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.ప్రకాశ్, సర్పంచ్ సురేఖరాముయాదవ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ విద్యార్థులను చదువుతోపాటు సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయడంతో సేవా భావం పెంపొందుతుందన్నారు. అదే విధంగా ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సుదర్శన్‌రెడ్డి మాట్లా డుతూ వారం రోజులపాటుగా విద్యార్థులు వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం దీపిక, అధ్యాపకులు హైమావతి, తిరుమల్‌రావు, వెంకట్‌రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ విద్యా వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కల్వరాలలో సీజనల్ హాస్టల్ ఏర్పాటు

వీపనగండ్ల: మండలంలోని కల్వరాల గ్రామంలో పీపుల్ డెవలప్‌మెంట్ (ఎస్‌పీడీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీజనల్ హాస్టల్‌ను మండల విద్యాధికారి జంగిరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు వలస వెళ్లిన విద్యార్థినులు, విద్యార్థులు సీజనల్ హాస్టల్ సదుపాయాలను సద్వినియోగపరచుకోవా లన్నారు. సీజనల్ హస్టల్‌లో ఉదయం టిఫిన్, సాయంత్రం భోజన సౌకర్యం కల్పించడంతో పాటు ఉపాధ్యాయ శిక్షణ పొందిన అభ్యర్థిచే ట్యూషన్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఎస్‌పీడీ సంస్థ డైరెక్టర్ రాఘవేందర్ మాట్లాడుతూ నేను చదువుకున్న పాఠశాల విద్యార్థులకు తన వంతు సహకారం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ కురుమ య్యా, రమణ, ఎల్లగౌడ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



హాస్టల్ ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఎంఈవో జంగి రెడ్డి



నగదును అందజేస్తున్న ఎంఈవో

ఉపాధ్యాయుడి కుటుంబానికి ఆర్థికసాయం

పెబ్బేరు రూరల్: పెబ్బేరు మండలం గుమ్మడం బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సయ్యద్‌పాషా (55) అనారోగ్యంతో హైదరాబాదులో చికిత్సపొందుతూ మరణించాడు. ఆయన స్వగ్రామం ఇదే మండలం తిప్పాయిపల్లి గ్రామం. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరపున ఆయన కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం ఇరవై వేల రూపాయలు మంజూరయ్యాయి. వీటిని శనివారం మండల విద్యాధికారి ఎం.జయరాములు సయ్యద్‌పాషా భార్యకు అందజేశారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడున్నాడు. ఉపాధ్యాయుడి ఆకస్మిక మృతి పట్ల ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశాయి.



క్యాలెండర్‌ను ఆష్కరిస్తున్న దృశ్యం

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

పాన్‌గల్:మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 2018 సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఆపార్టీ మండల కన్వీనర్ వెంకటయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలు సుఖ సంతో షాలతో ఉండాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో మండల నాయకులు రాముయాదవ్, నరసింహ, తిరుపతయ్య,చంద్రయ్య, రమేష్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బయో మెట్రిక్ మిషన్‌ను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

రేషన్ షాపులో బయోమెట్రిక్ మిషన్

వీపనగండ్ల: మండలంలోని రేషన్ దుకాణాలలో వినియోగదారుల మేలు కోసం బయోమెట్రిక్ మిషన్లను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ రమేష్ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని కల్వరాల గ్రామంలోని రైషన్ దుకాణంలో ప్రత్యేక అధికారి సంజీవ్ బయోమెట్రిక్ మిషన్‌లో రేషన్ వస్తువులకు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను ఇన్‌స్టాల్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. రేషన్ సరుకులను అర్హులైన లబ్దిదారులకు పంపిణీ చేయుటకు బయోమెట్రిక్ మిషన్ ఎంతగానో తోడ్పడుతుందన్నారు. రేషన్ డీలర్లు బయోమెట్రిక్ మిషన్ యొక్క పరిజ్ఞానాన్ని త్వరగా అవగాహన చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు కూడ సద్వినియోగం చేసుకోవాల ని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవి కుమార్, రేషన్ డీలర్ మండలాధ్యక్షుడు బస్వరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రికార్డుల కంప్యూటరీకరణ

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : రెవెన్యూ భూ రికార్డుల కంప్యూటరీకరణ నిర్విరామంగా కొనసాగుతుంది. వారం రోజులుగా జరుగుతున్న ప్రక్రియలో పగలు, రాత్రి తేడా లేకుండా అధికారులు శ్రమిస్తున్నారు. మండలలోని 17 గ్రామాలలో జనవరి 1 వరకు భూ సర్వేను విజయవంతంగా రెవెన్యూ సిబ్బంది పూర్తి చేశారు. తహసీల్దార్ జె.కె. మోహన్, డిప్యూటీ తహసీల్దార్ విజయ సింహల బృందాలచే భూ సర్వేను విజయవంతంగా పూర్తి చేశారు. చివరి దశలో జిల్లా కేంద్రం నుంచి నియమింపబడ్డ ఆర్ఐ సుల్తాన్ చేత కూడా రెండు గ్రామాల సర్వేను నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గడువు లోపు భూ రికార్డుల సర్వేను పూర్తి చేసిన అధికారులు రికార్డులని ఆన్‌లైన్ నమోదులో నిమగ్నమయ్యారు. సిబ్బంది సమస్య ఉన్నప్పటికీ ప్రైవేట్ కంప్యూటర్ ఆపరేటర్లను నియమించుకొని రికార్డుల కంప్యూటరీకరణను నిర్వహిస్తున్నారు.

ఇప్పటి వరకు 70 శాతం రికార్డులు నవీకరణ జరుగగా మరో రెండ్రోజుల్లో నూరుశాతం కంప్యూటరీకరణను పూర్తి చేయగలమని తహసీల్దార్ జె.కె. మోహన్ చెప్పారు. కలెక్టర్, ఆర్డీవోలు విధించిన గడువులోపు వంద శాతం ఆన్‌లైన్ నమోదును కూడా పూర్తిచేయగలమని ఆయన పేర్కొన్నారు.



కొనసాగుతున్న భూ రికార్డుల కంప్యూటరీకరణ

12న వివేకానంద విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ

అమరచింత : మండల కేంద్రంలోని కొత్తబస్టాండ్ వద్ద ఈనెల 12న స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ నిర్వహిస్తున్నట్లు వివేకానంద విగ్రహ కమిటీ కన్వీనర్ ఎం.విష్ణు, కో కన్వీనర్ టి. రమేష్, కేజీ మహేందర్‌రెడ్డిలు ఒక శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ భూమిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే జి. చిన్నారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి, వి.జగన్నాథ్‌రెడ్డి, టీఆర్ఎస్వీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరేష్‌రెడ్డిలు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమానికి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు విజ్ఞప్తి చేశారు.

టీ మాస్ ఫోరం గ్రామ కమిటీ ఎన్నిక



సమావేశంలో మాట్లాడుతున్న శ్యాంసుందర్

అమరచింత : మండలంలోని నాగల్‌కడ్మూర్‌లో శనివారం టీమాస్ మండల ఫోరం ఆధ్వర్యంలో నూతన గ్రామకమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగల్‌కడ్మూర్ టీమాస్ ఫోరం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్ అంజన్న, కో కన్వీనర్లుగా ఈర్లదిన్నె మునెప్ప, అరుణ్, కురుమున్న, ఆంజనేయులు, రాఘవేంద్రగౌడ్, సర్పంచ్ ఆంజనేయులు, సభ్యులు మునిస్వామి, చిన్నరాములు, హైమ్మద్‌పాష, రాజు, వెంకటేశ్, తిరుపతన్న, కుమ్మరి నారాయణలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టీమాస్ మండల నాయకులు శ్యాంసుందర్, డి. వెంకటేశ్, అజయ్, ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలకు భారీగా తరలిరావాలి

మదనాపురం : తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం స్థాపించి పది సంవత్సరాలు పూర్తైన సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు హైదరాబాద్ నాంపల్లిలోని లలిత కళా తోరణంలో 20వేల మందితో నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహ్మాగౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వార్షికోత్సవ సభలో అసంఘటిత కార్మికుల ఆర్థిక, సమాజిక పరిస్థితులపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రైవేటు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం స్థలాన్ని సేకరించాలని ఆర్డీవోకు వినతి

కొత్తకోట : కొత్తకోటలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం కోసం స్థల పరిశీలనకు రావాలని కోరుతూ శనివారం ఆర్డీవో చంద్రారెడ్డికి కొత్తకోట సర్పంచ్ చెన్నకేశవరెడ్డి, సీడీసీ చైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డిలు కలిసి వినతిపత్రం అందజేశారు. పేద ప్రజలకోసం ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి కావాల్సినన్ని డబుల్ బెడ్‌రూం ఇండ్లను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించడానికి సిద్ధంగా ఉన్నాడని వారు అన్నారు. దీనికోసం స్థలం లేనందున రోజులు గడుస్తున్నాయని అందుకు కొత్తకోటలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల స్థలాన్ని పరిశీలన చేయడానికి రావాలని వినతి ద్వారా ఆర్డీవోను కోరారు. వినతి పత్రాన్ని అందజేసిన వారిలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వామన్‌గౌడ్, మాజీ సర్పంచ్ బాలనారాయణ, రైతు సమన్వయకర్త కొండరెడ్డి, ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి బాలకృష్ణ, వార్డు మెంబర్ వెంకటన్నగౌడ్‌లు ఉన్నారు.



ఆర్డీవోకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

పౌష్టికాహారంతోనే తల్లీబిడ్డలకు ఆరోగ్యం

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : పౌష్టికాహారంతోనే తల్లీబిడ్డలకు ఆరోగ్యం చేకూరుతుందని ఎంపీటీసీ దేవరాజ్, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఏఎన్ఎంలు సరిత పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఆరెపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషకాహార దినోత్సవంలో వారు మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు ఆరోగ్య సిబ్బంది సూచించే పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. తల్లీబిడ్డలకు అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం లభిస్తుందని, ప్రతి ఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భిణులు ఆకుకూరలు, పాలు, గుడ్లు, పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకుంటేనే శిశువు ఆరోగ్యవంతంగా పుడుతుందన్నారు. బాలింతలు కూడా సరైన పోషకాహారం తీసుకుంటేనే శిశువుకు తగినన్ని పాలు ఇవ్వగలుగుతుందన్నారు. ఎప్పటికప్పుడు అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య కార్యకర్తలు సూచించే అంశాలను పాటించి గర్భిణి, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఆశ వర్కర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కార్యదర్శి నరేష్

ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఎంపికపట్ల హర్షం

కొత్తకోట : ఎస్సీ, ఎస్టీ తెలంగాణ రాష్ట్ర కమిషన్ చైర్మన్‌గా ఎర్రోల్ల శ్రీనివాస్‌ను ఎంపిక చేయడం పట్ల టీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు శ్రీనూజీ శనివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సీఎం కేసీఆర్ ఉద్యమ నాయకులను గుర్తుంచుకుని తనదైన శైలీలో వారికి ప్రత్యేక అవకాశం కల్పిస్తూ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేసి ఎర్రోల్ల శ్రీనివాస్‌ను నియమించడం జరిగిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ ద్వారా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పాటును అందించే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఉద్యమ నాయకులకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం అండగా ఉండడం హర్షించదగ్గ విషయమన్నారు. వీరితో పాటు మరో నలుగురికి ఎస్సీ, ఎస్టీ కమిషన్‌లో చోటు కల్పించడం సంతోషించదగ్గ విషయమన్నారు.



హర్షం వ్యక్తం చేస్తున్న టీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు శ్రీనూజీ

నవోదయ పరీక్షపై అవగాహన

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : నవోదయ పరీక్షకోసం స్థానిక లిటిల్ ఫ్లవర్ శిక్షణ కేంద్రం నిర్వాహకులు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఒక ప్రటకనలో తెలిపారు. ఈనెల 7న స్థానిక కార్యాలయంలో ఉదయం 11గంటలకు ఈ అవగాహన సదస్సును ప్రారంభించనున్నట్లు చెప్పారు. తక్కువ సీట్లకు వేల సంఖ్యలో పోటీపడుతున్న పరిస్థితుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికే సీట్లు దక్కుతుండగా విద్యార్థులకు పరీక్షపై ఉండే అపోహలను తొలగించి అనుమానాలను నివృత్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోరిన వారిలో మీర్జా ఆన్వర్‌బేగ్, అఖ్తర్‌బేగ్‌లు ఉన్నారు.

వేరుశనగకు కనీస మద్దతు ధర కల్పించాలి

కొత్తకోట : వేరుశనకు క్వింటాల్‌కు రూ.10వేలు కనీస మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాచాల యుగంధర్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు అనేక ఇబ్బందులతో పంటలను పండిస్తున్నారని అన్నారు. వేరుశనగ పంటను పండించడానికి రైతులు రాత్రింబవళ్లు కుటుంబానికి దూరంగా ఉండి అడవీ పందుల నుంచి పంటను కాపాడుకోవడానికి 24 గంటలు శ్రమపడి పండించిన పంటకు కనీస మద్దతు ధర లేనప్పుడు వారి ప్రయాసం వృథా అవుతుందని అన్నారు. రైతులకు 24 గంటల కరెంట్‌ను ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. దానితోపాటు కనీస మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు సూర్యం, బాలరాజు, కిరణ్, రాజు, రాఘవేంద్ర, నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహసీల్దార్

అమరచింత : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం తహసీల్దార్ కార్యాలయంలో యూటీఎఫ్ సంఘం నాయకుల సమక్షంలో తహసీల్దార్ పాండునాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఎం. శ్రీనివాసులు మాట్లాడుతూ యూటీఎఫ్ ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహిస్తుందన్నారు. క్యాలెండర్‌ను ఆవిష్కరించినవారిలో యూటీఎఫ్ నాయకులు అగ్రిప్పా, ఆదాం, రిటైర్డ్ ఉపాధ్యాయులు లూథర్, దేవస్వామి, సీఆర్పీ స్వామి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, వీఆర్వో నాగిరెడ్డి పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

తహసీల్దార్ ఆధ్వర్యంలో గ్రామసభ

మదనాపురం : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో తహసీల్దార్ సింధూజ ఆధ్వర్యంలో శనివారం గ్రామసభ ఏర్పాటు చేశారు. రికార్డుల శుద్ధీకరణ కార్యక్రమం పూర్తి చేసి, వాటి వివరాలను రైతుల సమక్షంలో రికార్డులను ప్రదర్శించారు. అనంతరం రైతులనుంచి అభ్యంతరాలు స్వీకరించి, ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సింధూజ మాట్లాడుతూ భూ సర్వేను మూడు విడతలుగా చేయడం జరిగిందని, మొదటి విడత గ్రామాలకి వెళ్లి రైతులతో మమేకమై ప్రక్షాళన నిర్వహించడం జరిగిందని అన్నారు. అక్కడ వచ్చిన అభ్యంతరాలను స్వీకరించి రెండో విడతగా ఆఫీసులో రికార్డులను కంప్యూటర్‌లో పొందుపరిచి వాటిని మళ్లీ గ్రామాలలో అధికారులు వచ్చి రైతులనుంచి వివరాలను తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యమ్మ, ఎంపీటీసీ వెంకట్‌నారాయణ, మార్కెట్ చైర్మన్ రాజేశ్వరమ్మ, రైతు సంఘం జిల్లా సభ్యులు రవీందర్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ హనుమాన్‌రావు, టీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు సత్యంయాదవ్, రంగన్న, భీంరెడ్డి, బాలకృష్ణ, శంకర్‌యాదవ్, చాంద్ పాష, జగదీష్, సాయిలు, కృష్ణ పాల్గొన్నారు.



రైతులకు ప్రొసిడింగ్ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

అందరికి అనుకూలమైంది..

24 గంటల కరెంట్

- రైతును రాజు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి
- పల్లెనిద్రలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి



గ్రామంలో పల్లెనిద్ర చేసేందుకు వస్తున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి

పెద్దమందడి : తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతుకు 24 గంటల కరెంట్ అనుకూలమైందని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి మండలంలోని గట్లఖానాపూర్ గ్రామంలో ఆయన పల్లెనిద్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన రాత్రివేళలో పొలాలకు వెళ్లే రైతులను కలుసుకుని మాట్లాడారు. ముందుగా ఆయనకు గ్రామస్తులు బాజభజంత్రీ, డప్పువాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న 24 గంటల కరెంట్ నిర్ణయం దేశంలోనే గొప్ప నిర్ణయమని అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు తెలంగాణలో నిరంతర విద్యుత్ సరఫరాపై తమ తమ రాష్ట్రాలలో కూడా ఇవ్వడానికి ఆరా తీస్తున్నారని ఆయన అన్నారు. రైతులు రాత్రివేళలో వేరుశనగ, వరి పంటలకు నీరు పారించే తిప్పలు తప్పిందన్నారు. ప్రతి రైతు తమ వీలునుబట్టి పంట పొలాలకు నీరు పారించుకోవచ్చని అన్నారు. దేశ నలుమూలల నుంచి నిరంతర విద్యుత్‌పై ముఖ్యమంత్రికి ప్రశంసలు వస్తున్నాయని అన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఉన్న రైతులను రాజులను చేసేందుకు సాగునీరు, పెట్టుబడి, రైతు గిట్టుబాటు ధర, రైతు సమన్వయ కమిటీలు, రైతు ధాన్యం నిల్వ చేసుకునేందుకు గోదాంలు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. అదేవిధంగా ఆదివారం ఉదయం గ్రామంలో పర్యటించి గ్రామ సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకొనున్నట్లు తెలిపారు. అనంతరం ఎంపీటీసీ జెరుషమ్మ శాలువాతో ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ సమన్వయకర్త జగదీశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మెగారెడ్డి, ఎంపీపీ దయాకర్, జడ్పీటీసీ వేణుగోపాల కృష్ణ, సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కుమార్‌యాదవ్, గొర్ల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షుడు కురుమూర్తియాదవ్, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు రాజప్రకాష్ రెడ్డి, రాంచంద్రారెడ్డి, గొర్ల కాపరుల జిల్లా డైరెక్టర్ నాగేంద్రంయాదవ్, టీఆర్‌ఎస్ నాయకులు శివశంకర్, వెంకటేష్, హనుమంతు, కృష్ణ, వేణు, వెంకటయ్య, బాలరాజు సాగర్, కేశవులు, దామోదర్, సేవ్యానాయక్, నాగిరెడ్డి, నాగరాజు ఉన్నారు.

వందశాతం పన్నులు వసూలు చేయాలి

వనపర్తి రూరల్ : గ్రామాలలో పన్నులను వందశాతం వసూల్ అయ్యేలా పంచాయతీ సెక్రటరీలు కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య అన్నారు. శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేస్తు గ్రామాలలో ప్రతి ఇంటికి చెత్త బుట్టలను పంపిణీ చేస్తూ తడి, పోడి చెత్తలను వేరు చేసి సేకరించేలా ప్రజలకు అవగాహన చర్యలు తీసుకొవాలని తెలిపారు. గ్రామాలలో వంద శాతం మరుగు దొడ్ల నిర్మించుకొనేలా, వాటిని వినియోగించుకొనేలా చూడాలని అన్నారు. అదేవిధంగా బహిరంగ మల విసర్జన చేసే వారికి రూ.500లు జరిమానా విధించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామంలో హరితహారం కింద నాటిన చెట్లను సంరక్షించేందుకు మొక్కమొక్కకు నీరు కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని సూచించారు. గ్రామంలో ఏర్పాటు చేసి తాగునీటి ట్యాంకులు నీరు నిండి రోడ్లపైకి రాకు ండా చూసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు గ్రామంలో బ్లీచింగ్ పౌడర్, సున్నని చల్లించేలా చర్యలు తీసుకొవాలని తెలిపారు. గ్రామాభివృద్ధి జరగాలంటే గ్రామ ంలో ఇంటి పన్ను, నల్ల చార్జీలు తదితర వాటిని కచ్చితంగా వసూలు చేయాలని సూచించారు. వసూలు చేసిన వాటి వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. వీటిపై మండల పరిషత్ అధికారులు, పీఆర్, ఆర్‌డీలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తగు చర్యలు తీసుకొవాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామ కార్యదర్శులకు సూచనలు చేస్తున్న డీపీవో

క్రికెట్ కిట్లు అందజేసిన నిరంజన్‌రెడ్డి



క్రికెట్ కిట్లను అందిస్తున్న నిరంజన్‌రెడ్డి

గోపాల్‌పేట : మండలంలోని ఏదుట్ల గ్రామ యువకులకు శనివారం ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి జిల్లా కేంద్రంలోని తమ నివాసంలో క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో యువకులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు. ఎంజీకేఎల్‌ఐ నీటిని అందించేందుకు అహర్నిశలు శ్రమించిన నిరంజన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు యాదగిరి, రాజేష్, లింగం, లోకేష్, బాల్‌రాజు, రమేష్, శ్రీనివాసులు, జయపాల్, రాందాసు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

కల్తీ కల్లును విక్రయిస్తే చర్యలు

వనపర్తి క్రైం : కల్లు దుకాణాల్లో మత్తు పదార్థాలు కలిపి కల్లును విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సూపరిటెండెంట్ మధు తెలిపారు. శనివారం పట్టణలోని ఎక్సైజ్ స్టేషన్‌లో గౌడ సంఘం కులస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆరు మండలాల గౌడ కులస్తులతో సీఐ వేణుకుమార్ ఆధ్వర్యంలో కల్తీకల్లుపై అవగాహన కల్పించారు.

జిల్లాలో స్వచ్ఛమైన చెట్టు కల్లునే అమ్మాలని సూచించారు. ప్రభుత్వం కల్తీ కల్లు విక్రయాలపై చాలా సీరియస్‌గా ఉందని, ఎవరైనా అలాంటి పనులు చేస్తే మానుకోవాలని తెలిపారు. మత్తు పదార్థాలతో చేసిన కల్లు తాగడం వల్ల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయన్నారు.

సమావేశంలో ఖిల్లాఘణపురం ఎక్సైజ్ ఎస్‌ఐ బాలరాజు, గౌడ సంఘం కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలో డీఈవో తనిఖీ

వనపర్తి విద్యావిభాగం : జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలను శనివారం ఉదయం జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావు ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని మౌలిక సదుపాయాలు, అకాడమిక్ రిజిస్టర్లు, పాఠశాల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాల లో పదో తరగతి విద్యార్థులకు గణితంకు సంబంధించిన మౌలిక భావాలపై ప్రశ్నలు వేసి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. త్రీ ఆర్స్, గణితం, సబ్జెక్టులలో వెనుకబడి ఉన్నారని ప్రత్యేక ఉపాధ్యాయులచేత బోధన చేసి మెరుగైన ఫలితాలు రాబట్టాలని అన్నారు. ఈ ఏడాది 10:10 పాయింట్లు సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వ పా ఠశాలలో మెరుగైన బోధనను కొనసాగిస్తున్నామని, ప్రైవేట్ పాఠశాలలో కూడా ఫలితాలకు చేపడుతున్న చర్యలు, వారి సామర్థ్యాలను తెలుసుకునేందుకు ఆకస్మిక తనిఖీ చేపట్టినట్లు డీఈవో తెలిపారు.

ఆత్మకూరు ఎంపీడీవోగా శ్రీపాదు

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : ఆత్మకూరు ఎంపీడీవోగా శ్రీపాదు నియామకమయ్యాడు. కలెక్టర్ ఆదేశాల మే రకు శనివారం ఆయన స్థానిక కార్యాలయంలో బాధ్యతలు చేపట్టాడు. మక్తల్ మండలం జక్లేర్ గ్రామంలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తించాడు. 2011లో గ్రూప్-1 పరీక్ష రాసిన ఆయనకు ప్రస్తుతం పోస్టింగ్ లభించింది. 19 ఏళ్లు ఉపాధ్యాయుడిగా బాధ్యతలు చేపట్టిన ఆయన మొదటి పోస్టింగ్‌తోనే ఆత్మకూరు ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టాడు. బాధ్యతలు చేపట్టిన ఆయనకు సూపరింటెండెంట్ నాగేంద్రయ్య, కార్యదర్శులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

49. ప్రపంచ మానవాభివృద్ధి సూచీలో చివరి స్థానంలో ఉన్న దేశం?
1) సియెర్రాలియోన్ 2) లిబియా
3) ఇథియోపియా 4) సూడాన్

50. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఎన్నో అంతర్జాతీయ సమావేశం నిర్వహించనున్నారు?
1) 40 2) 42 3) 43 4) 48

51. వరల్డ్ బుక్‌ఫెయిర్ జనవరి 6 నుంచి 14 వరకు ఏ నగరంలో జరుగుతున్నది?
1) హైదరాబాద్ 2) కోల్‌కతా 3) న్యూఢిల్లీ 4) పాట్నా

52. దేశంలో పౌష్టికాహారలోపాన్ని నియంత్రించేందుకు జాతీయ పౌష్టికాహార మిషన్ (ఎన్ఎన్ఎం)ను ఏర్పాటుచేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించి మూడేండ్లకు రూ. 9046.17 కోట్లు కేటాయించింది. అయితే ఎన్ఎన్ఎం ఏర్పాటు నిర్ణయాన్ని కేంద్రం ఎప్పుడు తీసుకుంది?
1) 2017, డిసెంబర్ 1 2) 2017, నవంబర్ 1
3) 2017, సెప్టెంబర్ 1 4) 2017, అక్టోబర్ 1

53. 2022లో 39వ జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వనున్న రాష్ట్రం?
1) పశ్చిమబెంగాల్ 2) కేరళ 3) బీహార్ 4) మేఘాలయ

54. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ ముసాయిదాను విడుదల చేసిన రాష్ట్రం?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) అస్సాం
3) హిమాచల్‌ప్రదేశ్ 4) బీహార్

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించినవారు?

కరెంట్ అఫైర్స్ & జీకే

వేముల సైదులు
జీకే & కరెంట్ అఫైర్స్ నిపుణులు
ఆర్‌సీ రెడ్డి స్టడీ సర్కిల్
హైదరాబాద్



1. రాష్ట్ర ఆర్థిక సంఘం తొలి చైర్మన్?
1) నిరంజన్‌రెడ్డి 2) రాజేశంగౌడ్
3) ఎం చెన్నయ్య 4) శ్రీనివాస్

2. 84వ రంజీట్రోఫీ విజేత విదర్భ, రన్నరప్ ఢిల్లీ. అయితే ఢిల్లీ జట్టు ఎన్నిసార్లు రంజీ ట్రోఫీ విజేతగా నిలిచింది?
1) ఆరు 2) 7 3) 8 4) 9

3. కింది వాటిలో 1934-35 మధ్య ఏ టోర్నీ ప్రారంభమైంది?
1) సంతోష్ 2) రంజీ
3) విజయ్‌హజారే 4) దులీప్

4. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 2018, జనవరి 1 నుంచి వ్యాట్ అమలులోకి వచ్చింది. మన దేశంలోని హర్యానా రాష్ట్రంలో వ్యాట్ ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2003 2) 2004 3) 2005 4) 2006

5. స్వచ్ఛ భారత్ మిషన్ బహిరంగ మల విసర్జన రహిత నగరంగా హైదరాబాద్‌ను ప్రకటించింది. గతంలో ఈ హోదా ఏయే నగరాలకు దక్కింది?
1) విశాఖపట్నం, ముంబై 2) ముంబై, చెన్నై
3) చెన్నై, కోల్‌కతా 4) ఢిల్లీ, కోల్‌కతా

6. ప్రముఖ గాయని రాధా విశ్వనాథన్ 2018, జనవరి 3న ఏ నగరంలో మృతిచెందారు?
1) బెంగళూరు 2) చెన్నై
3) హైదరాబాద్ 4) కోల్‌కతా

7. 35 ఏండ్ల తర్వాత సౌదీ అరేబియాలో ఏ సినిమా విడుదల కానున్నది?
1) రోబో 2.0 2) రోబో
3) పద్మావతీ 4) న్యూటన్



8. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ కమిషన్‌లో సభ్యులు కాని వారు?
1) బీ విద్యాసాగర్ 2) కే నీలాదేవి
3) రాంపాల్‌నాయక్ 4) పైడి నర్సింహ

9. భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే ఎంపికయ్యారు. గతంలో ఆయన ఏ దేశంలో భారత రాయబారిగా పనిచేశారు?
1) హాంకాంగ్ 2) చైనా
3) జర్మనీ 4) జపాన్

10. భారత్, చైనాల మధ్య 'డోక్లామ్' వివాదం ఎన్ని రోజుల పాటు కొనసాగింది?
1) 55 2) 56 3) 57 4) 58

11. కింది వాటిలో 2018, ఫిబ్రవరి 14 నుంచి 19 వరకు ఏ సదస్సు జరుగనున్నది?
1) ఐటీ కాంగ్రెస్ 2) బయో ఏషియన్
3) ఖనిజ సంపద 4) పర్యావరణం

12. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏ రోజు నుంచి సరఫరా చేస్తున్నది?
1) 2018, జనవరి 1 2) 2018, జనవరి 2
3) 2018, జనవరి 3 4) 2018, జనవరి 4



13. కింది వాటిలో భీమా కోరెగావ్ అల్లర్లతో సంబంధం ఉన్న రాష్ట్రం?
1) మహారాష్ట్ర 2) ఉత్తరప్రదేశ్
3) మధ్యప్రదేశ్ 4) రాజస్థాన్

14. భరిపా బహుజన్ మహాసంఘ్ ర్యాలీ కారణంగా కింది వాటిలో ఏ రాష్ట్రంలో అల్లర్లు జరిగాయి?
1) మహారాష్ట్ర 2) కర్ణాటక
3) ఉత్తరప్రదేశ్ 4) తమిళనాడు

15. కింది వాటిలో దేశంలో అత్యంత వేగంగా (గంటకు 160 కి.మీ.) నడిచే రైలు ఏది?
1) గతిమాన్ ఎక్స్‌ప్రెస్ 2) తేజస్ ఎక్స్‌ప్రెస్
3) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 4) బంధన్ ఎక్స్‌ప్రెస్

16. కింది వాటిలో కోల్‌కతా- ఢాకా మధ్య నడిచే రైలు ఏది?
1) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 2) బంధన్ ఎక్స్‌ప్రెస్
3) మాతృభూమి 4) కర్మభూమి

17. పీఎస్ఎల్వీ సీ-40 రాకెట్ ద్వారా ఎన్ని ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించనున్నారు?
1) 21 2) 31 3) 41 4) 28

18. 105వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో నిర్వహించనున్నారు?
1) కర్ణాటక 2) తమిళనాడు
3) తెలంగాణ 4) మణిపూర్

19. అమెరికా బయట గూగుల్ ఎక్స్‌ప్రెస్ తొలి కేంద్రం ఎక్కడ ప్రారంభించనున్నారు?
1) హైదరాబాద్ 2) విశాఖపట్నం
3) బెంగళూరు 4) మైసూరు

20. సర్కారు దవాఖానల్లో జన్మించే ఆడపిల్లల సంరక్షణ కోసం 'అదృష్టలక్ష్మి' కార్యక్రమాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1న ప్రారంభించింది?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) కర్ణాటక 4) తమిళనాడు

21. బొగ్గు కుంభకోణం కేసులో తాత్కాలిక బెయిల్ పొందిన మధు కోడా ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
1) తమిళనాడు 2) ఉత్తరప్రదేశ్
3) జార్ఖండ్ 4) ఛత్తీస్‌గఢ్

22. కింది వారిలో రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యదర్శి ?
1) సురేష్ చందా 2) అరవింద్‌కుమార్
3) ఒమర్ జలీల్ 4) దానకిశోర్

23. యునిసెఫ్ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా జనవరి 1న ఎంత మంది శిశువులు జన్మించారు?
1) 3.86 లక్షలు 2) 2.86 లక్షలు
3) 2.70 లక్షలు 4) 2.45 లక్షలు

24. కింది వాటిలో ఏ సంస్థ రాయబారి అడ్రయ్ అజావులా?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెచ్‌వో

25. కింది ఏ సంస్థకు 1965లో నోబెల్ బహుమతి లభించింది?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెచ్‌వో

26. ప్రపంచంలోనే అత్యంత రద్దీ గల ఎయిర్‌పోర్టు ?
1) జాన్ ఎఫ్ కెన్నడీ ఎయిర్‌పోర్టు
2) ఇందిరాగాంధీ ఎయిర్‌పోర్టు
3) రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్టు
4) షార్జా ఎయిర్‌పోర్టు

27. క్రికెట్ మ్యాచ్‌ను ఒకేసారి 50 వేల మంది ప్రేక్షకులు వీక్షించే సామర్థ్యం ఉన్న స్టేడియం ఏది?
1) వడోదర 2) దుబాయ్
3) షార్జా 4) వాంఖడే

28. రాష్ట్ర ప్రభుత్వం ఏ జాతరను జాతీయ జాతరగా గుర్తించాలని కేంద్రప్రభుత్వాన్ని కోరింది?
1) నాగోబా 2) మేడారం
3) గొల్లగట్టు 4) ఏడుపాయలు

29. చంద్రుడి ఉపరితలంపైకి ఏ దేశం రోవర్‌ను పంపనున్నది?
1) అమెరికా 2) జపాన్
3) జర్మనీ 4) చైనా

30. కేంద్ర ప్రెస్ అకాడమీ చైర్మన్?
1) ఆర్కే మాథుర్ 2) చంద్రకుమార్ మురళీప్రసాద్
3) విశ్వాస్‌కుమార్ 4) అరవింద్‌కుమార్

31. కింది వాటిలో ఏ రెండు దేశాలు 70 ఏండ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోనున్నాయి?
1) దక్షిణకొరియా, ఉత్తరకొరియా
2) ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం
3) నమీబియా, అంగోలా
4) జపాన్, దక్షిణకొరియా


32. 2018లో 23వ వింటర్ ఒలింపిక్స్‌ను ప్యాంగ్‌చాంగ్ పట్టణంలో నిర్వహించనున్నారు. ఇందులో మొత్తం క్రీడాంశాలు ఎన్ని?
1) ఆరు 2) ఏడు 3) ఎనిమిది 4) తొమ్మిది

33. కింది వాటిలో కోకాపేటలో ఏ సామాజికవర్గానికి ప్రత్యేక భవన నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
1) గొల్లకురుమ 2) గౌడ
3) బ్రాహ్మణ 4) పద్మశాలి

34. బేటీ బచావో బేటీ పడావో రాష్ట్ర ప్రచారకర్తగా ఎవరు నియమితులయ్యారు?
1) సమంత 2) రకుల్‌ప్రీత్‌సింగ్
3) సానియామీర్జా 4) మిథాలీరాజ్

35. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లిలో ఏ సంస్థ నిర్మాణానికి కేంద్రప్రభుత్వం ఆమోదం తెలిపింది?
1) రైల్వేజోన్ 2) సైనిక్ స్కూల్
3) ఎయిర్‌పోర్టు 4) సాంస్కృతిక పరిషత్

36. రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించిన అన్వర్ జలాల్‌పూర్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
1) మధ్యప్రదేశ్ 2) తమిళనాడు
3) ఉత్తరప్రదేశ్ 4) రాజస్థాన్



37. కింది వాటిలో సాహిత్యరంగంతో సంబంధం లేని బహుమతి?
1) వ్యాస్ సమ్మాన్ 2) కబీర్ సమ్మాన్
3) కాళిదాసు సమ్మాన్ 4) సుధాకర్ సమ్మాన్

38. కింది వారిలో 2017కు వైద్యరంగంలో నోబెల్ బహుమతి గ్రహీతలతో సంబంధం లేనివారు?
1) జఫ్రిన్ సి హల్
2) మైఖేల్ డబ్ల్యూ యంగ్
3) మైఖేల్ రోష్ బాస్ 4) మైఖేల్ బరోస్

39. 2018 ఏప్రిల్ 5 - మే 4 వరకు ఆస్ట్రేలియాలో 21వ కామన్‌వెల్త్ క్రీడలు జరుగనున్నాయి. ఈ టోర్నీలో మొత్తం క్రీడాంశాలు?
1) 19 2) 18 3) 20 4) 21

40. కింది వాటిలో ఏ రాష్ట్ర శాసనసభలో సభ్యుల సంఖ్య 60 కాదు?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) త్రిపుర
3) నాగాలాండ్ 4) గోవా

41. సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కమిషనర్ డాక్టర్ రాజా సదారాం ఏ జిల్లాకు చెందినవారు?
1) మహబూబ్‌నగర్ 2) జనగామ
3) వరంగల్ 4) భువనగిరి

42. మిస్ వరల్డ్ కిరీటం ఎన్నేండ్ల తర్వాత 2017లో భారత్‌ను వరించింది?
1) 16 2) 17 3) 18 4) 19

43. మానేరు డ్యాం ప్రాజెక్టు ఏ జిల్లాలో ఉన్నది?
1) పెద్దపల్లి 2) కరీంనగర్
3) జగిత్యాల 4) సిరిసిల్ల

44. ప్రపంచంలో తొలిసారి గూడ్స్ సర్వీస్ ట్యాక్స్ (జీఎస్టీ)ని అమలు చేసిన దేశం?
1) జపాన్ 2) జర్మనీ
3) ఫ్రాన్స్ 4) అమెరికా

45. ఏ దేశ అంతరిక్ష పరిశోధన సంస్థ ఏర్పడి 60 ఏండ్లు పూర్తికావస్తున్నాయి?
1) అమెరికా 2) జపాన్
3) ఫ్రాన్స్ 4) యురోపియన్ యూనియన్

46. ట్రిపుల్ తలాక్ బిల్లుకు లోక్‌సభ ఏ తేదీన ఆమోదం తెలిపింది?
1) డిసెంబర్ 28 2) డిసెంబర్ 30
3) డిసెంబర్ 29 4) డిసెంబర్ 27

47. కింది వాటిలో జర్మనీతో సంబంధం లేని సంస్థ ?
1) వోక్స్ వ్యాగన్ 2) ఫోర్డ్
3) హీరో 4) టయోటా

48. కేంద్రప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రుల సంఖ్య?
1) 76 2) 86 3) 73 4) 78

సమాధానాలు

1-2,	2-2,	3-2,	4-1,	5-1,	6-1,
7-2,	8-4,	9-4,	10-4,	11-3,	12-1,
13-1,	14-1,	15-1,	16-2,	17-2,	18-4,
19-2,	20-3,	21-3,	22-1,	23-1,	24-2,
25-3,	26-4,	27-2,	28-2,	29-4,	30-2,
31-1,	32-2,	33-1,	34-2,	35-3,	36-3,
37-4,	38-4,	39-2,	40-4,	41-3,	42-2,
43-2,	44-3,	45-1,	46-1,	47-4,	48-1,
49-1,	50-4.	51-3	52-1	53-4	54-2



పోచిగుట్ట వద్ద ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న నిరంజన్‌రెడ్డి

- మిషన్ భగీరథ ద్వారా పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన నీరు
- వనపర్తికి 16 ఎంఎల్‌డీల నీటిని అందించేందుకు ప్రణాళికలు
- రూ.33 కోట్లతో పనులు ప్రారంభం
- ప్రతి మనిషికి 135 లీటర్ల శుద్ధమైన తాగునీరు సరఫరా
- అదనంగా మరో 5 వేల నూతన నల్లా కనెక్షన్లు
- రామన్‌పాడు పథకాలకు గుంపుగట్టు వద్ద అనుసంధానం
- మరో 4 వాటర్ ట్యాంకుల నిర్మాణం
- 2033 జనాభాకు అనుగుణంగా రూపకల్పన

శరవేగంగా..



వనపర్తి, నమస్తే తెలంగాణ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మిషన్ భగీరథ ద్వారా జిల్లా కేంద్రంలోని ప్రజలందరికీ తాగునీటిని అందించేందుకు అధికార యంత్రాంగం ఎంతో కృషి చేస్తున్నది. జనాభాకు అనుగుణంగా 16 ఎంఎల్‌డీల (మిలియన్ లీటర్స్ ఫర్ డే) శుద్ధమైన తాగునీటిని అందించేందుకు ప్రణాళిక రూపకల్పన చేసి, రూ.33కోట్లతో పనులను ప్రారంభించారు.

ప్రస్తుతం పట్టణ ప్రజలకు రామన్‌పాడు నుంచి రెండు తాగునీటి పథకాల ద్వారా నీటిని అందిస్తున్నారు. రామన్‌పాడు నుంచి పాతస్కీం, కొత్తస్కీం పథకాల కింద 12.5 ఎంఎల్‌డీ నీరు అందించాల్సి ఉంది. కానీ మోటర్ల మరమ్మతుల కారణంగా ప్రస్తుతం 9 ఎంఎల్‌డీల నీటిని అందించే పరిస్థితి కూడా లేకుండా పోయింది. పెరిగిన పట్టణ జనాభాకనుగుణంగా మిషన్ భగీరథ ద్వారా 16 ఎంఎల్‌డీల నీటిని అందించనున్నారు. 11 వాటర్ ట్యాంకులకు అదనంగా మరో 4 వాటర్ ట్యాంకులను నిర్మించనున్నారు. ప్రతి నల్లాకు మీటర్ కనెక్షన్ ఇచ్చి, ప్రతి మనిషి 135 లీటర్ల శుద్ధమైన తాగునీటిని అందించనున్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో రెణ్నెళ్ల కిందట జలభాండాగారాల ఏర్పాటు పనులకు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే చిన్నారెడ్డి శంకుస్థాపన చేశారు.

18 లక్షల లీటర్ల సామర్థ్యంతో..

జిల్లా కేంద్రంలోని ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా 16 ఎంఎల్‌డీల నీటిని సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగానే 18 లక్షల లీటర్ల సామర్థ్యం ఉన్న వాటర్ ట్యాంకుల ఏర్పాటుకు పూనుకున్నారు. అయితే, ప్రస్తుతం పట్టణంలో తాగునీటిని అందించేందుకు పీర్ల గుట్ట దగ్గర 7 లక్షలు, 6 లక్షల లీటర్ల సామర్థ్యంతో రెండు, పోచిగుట్ట దగ్గర 2 లక్షలవి రెండు, కేడీఆర్ అనూస్ స్కూల్ దగ్గర 6 లక్షలది ఒకటి, పాతకోట దగ్గర 2.30 లక్షలది, గాంధీనగర్‌లో 5 లక్షలు, 2.30లక్షల లీటర్ల రెండు ట్యాంకులు, 4వ వార్డు వశ్యతండా దగ్గర 5 లక్షలు, చిట్యాల వైపు 9 లక్షల లీటర్ల సామర్థ్యం ఉన్న ట్యాంకుల ద్వారా ప్రజలకు నీటిని అందిస్తున్నారు. అయితే మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు నీటిని అందించేందుకు పట్టణంలోని గుంపుగట్టు దగ్గర 18 లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకు, అదే విధంగా గాంధీనగర్ దగ్గర 12 లక్షలు, పోచిగుట్ట దగ్గర 5 లక్షల లీటర్లు, పీర్లగుట్ట దగ్గర 5 లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకులను అదనంగా నిర్మించనున్నారు. ఈ నాలుగు ట్యాంకులు పూర్తిచేసిన వెంటనే, మిషన భగీరథ ద్వారా తాగునీటిని ప్రజలకు అందించనున్నారు. వాటికి సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

గుంపుగట్టు నుంచి నీటి సరఫరా..

పట్టణానికి కొత్తకోట మండలం గుంపుగట్టు దగ్గర ఉన్న సంపుద్వారా నీటిని అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. నీటిని సరఫరా చేసేందుకు ఇక్కడ ప్రత్యేకంగా సంపు నిర్మాణం చేపట్టారు. ఇక్కడి నుండి పట్టణానికి 16 ఎంఎల్‌డీల నీటిని సరఫరా చేయనున్నారు. ఇప్పటికే సరఫరా అవుతున్న రామన్‌పాడుకు చెందిన రెండు తాగునీటి పథకాల పైప్‌లైనింగ్‌కు మిషన్ భగీరథకు చెందిన శుద్ధి నీటిని గుంపుగట్టు వద్ద అనుసంధానం చేస్తారు. ఆ తర్వాత పట్టణంలోని పాత, కొత్త వాటర్ ట్యాంకులకు నీటిని సరఫరా చేసి ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించనున్నారు.

కాగా, రామన్‌పాడు రెండు స్కీంల ద్వారా గుంపుగట్టుకు 12.5 ఎంఎల్‌డీల నీరు రావాల్సి ఉంది. కానీ మోటర్ల మరమ్మతులు, కాలం చెల్లినవి కావడంతో 9 ఎంఎల్‌డీల నీరు మాత్రమే గుంపుగట్టుకు చేరుతోంది. ఇందుకు గాను రూ.2కోట్ల 15 లక్షలతో రామన్‌పాడు పాతస్కీం పంపుసెట్లను మరమ్మతులు చేయించారు. కొత్తస్కీం మోటర్ల మరమ్మతులు చేయిస్తే అనుకున్న మేర నీరు చేరుతోంది. కానీ మున్సిపాలిటీలో నిధులు లేనందున మిషన్ భగీరథ పథకం వారు మరమ్మతులు చేసేందుకు ముందుకొచ్చారు. రామన్‌పాడుకు నుంచి గుంపుగట్టుకు 12.5 ఎంఎల్‌డీల నీరు చేరితే, గుంపు గట్టు నుంచి 3.5 ఎంఎల్‌డీల నీటిని అనుసంధానం చేసి వనపర్తికి 16 ఎంఎల్‌డీల నీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకుని అధికారులు ముందుకు వెళుతున్నారు.

80 కి.మీ పైప్‌లైనింగ్..

శుద్ధమైన తాగునీటిని అందించేందుకు 80 కిలోమీటర్ల మేర పైప్‌లైనింగ్ అవసరమవుతుందని ప్రణాళికలు రూపొందించారు. అంతర్గత పైప్‌లైనింగ్‌కు వీటిని అనుసంధానం చేసి మిగిలిన ప్రాంతాల్లో కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేసి నీటిని సరఫరా చేయనున్నారు. 2011 జనాభా ప్రకారం పట్టణంలో 60,549 మంది జనాభా ఉండగా, ప్రస్తుతం 90 వేలకు చేరుకుంది. 2033 జనాభా ఆధారంగా నీటిని అందించేందుకు 16 ఎంఎల్‌డీల నీటిని అందించనున్నారు. పట్టణంలో ప్రస్తుతం 9,300 నల్లా కనెక్షన్‌లు ఉండగా మరో 5 వేలను కొత్తగా ఇవ్వనున్నారు. ప్రతి కనెక్షన్‌కు మీటర్ బిగించనున్నారు. 18 నెలల్లో పనులు పూర్తి చేయాలని ఆమోదం ఉండగా, ఏడాదిలోపే పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు.

ప్రజలకు శుద్ధమైన తాగునీరు..

మిషన్ భగీరథ ద్వారా జిల్లా కేంద్రంలోని ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించేందుకు పనులు ప్రారంభించాం. పీర్లగుట్ట, పోచిగుట్ట దగ్గర వాటర్ ట్యాంకుల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఏడాది లోగా పనులు పూర్తి చేసేందుకు వేగిరం చేస్తున్నాం. 16ఎంఎల్‌డీల నీటిని గుంపు గట్టు నుంచి రామన్‌పాడు పథకాలకు అనుసంధానం చేసి వనపర్తికి శుద్ధమైన తాగునీటిని అందించనున్నాం. ప్రతి మనిషికి 135 లీటర్ల శుద్ధమైన తాగునీరు అందిస్తాం.



- చంద్రశేఖర్, పబ్లిక్ హెల్త్ అధికారి, వనపర్తి

ఎగ తాళి





- తాళి బంధం తెంపుకుంటున్నారు..
- కుటుంబాల్లో చిచ్చు పెడుతున్న అక్రమ సంబంధాలు
- కట్టుకున్నోళ్ని.. కన్నోళ్లను వదిలి అఘాయిత్యాలు..
- చిరు ప్రాయంలోనే చిన్నారులపై ప్రభావం
- మొన్న స్వాతి.. నిన్న జ్యోతి
- హత్యల్లో సినిమాల ప్రభావం

నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ : ఇటీవల అక్రమ సంబంధాలతో భర్తలను కడతేరుస్తున్న సంఘటనలు ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎక్కువయ్యాయి. ఇలాంటి సంఘటనలతో మహిళా లోకం ఓ వైపు తలదించుకుంటూనే ఉంది. అక్కడక్కడ ఇలాంటి సంఘటనలతో ఇబ్బందుల పాలవుతున్నారు.

కట్టుకుని.. కాపురం చేసి..!

జీవితాంతం తోడు.. నీడగా బతుకుతామని అగ్నిసాక్షిగా ప్రమాణాలు చేసి ఒక్కటవుతున్న జంటలు మధ్యలోనే తనువు చాలించుకుంటున్నారు. మధ్యలో వచ్చే కొత్త స్నేహితులు.. కట్టుకున్నోళ్ని కాటికి పంపేంత లోతుగా అక్రమ సంబంధాలు దారి తీస్తున్నాయి. అక్రమ సంబంధాల నెపంతో భార్యలను హత్య చేసే సంఘటనలు కూడా అనేకం ఉంటున్నాయి. భర్తల చేతిలో హత్యలకు గురవుతున్న మహిళల్లో దాదాపు కేసులన్నీ ఇవే ఉంటున్నాయి. కానీ ఇటీవల కేసులు తారుమారవుతున్నాయి. భార్యభర్తల మధ్య చిచ్చు పెడుతున్న అక్రమ సంబంధాలు హత్యలకు దారి తీస్తున్నాయి. ప్రియుళ్లతో కలిసి భర్తలను హతమారుస్తున్నారు. కొంతమంది భర్తను, పిల్లలను వదిలేసి మధ్యలో వచ్చిన ప్రియుడితో కలిసి వెళ్లిపోతున్నారు. కానీ.. మరికొందరు ఏకంగా భర్తలను పరలోకానికే పంపిస్తున్నారు.

తల్లడిల్లుతున్న పసిప్రాణాలు..

అమ్మానాన్న ఒడిలో అల్లారుముద్దుగా ఆడుకోవాల్సిన పసి హృదయాలు తల్లడిల్లుతున్నాయి. అంతేకాదు.. నిందుతుల తల్లిదండ్రులకు సైతం పుట్టెడు శోకాన్ని మిగుల్చుతున్నాయి. నలుగురిలో తలెత్తుకోలేక బతుకలేక పోతున్నారు. అయ్యో.. భర్తను చంపింది మీ బిడ్డేనా.. అనే మాటలతో బతికుండగానే చచ్చిపోతున్నారు. ఇక అగ్నిసాక్షిగా ఒక్కటైన జంటకు పుట్టిన పసి హృదయాలు చిన్నతనంలోనే అతిపెద్ద షాక్ తింటున్నారు. నాన్న ఎక్కడున్నాడో తెలియదు.. అమ్మ పోలీసుల మధ్య.. ఉక్కు సంకెళ్లతో ఎందుకుందో తెలిసీ తెలియక తల్లడిల్లుతున్నారు. చిరుప్రాయంలో వృద్ధుల మధ్య పెరుగుతున్నారు. అమ్మానాన్నతో ఉండాల్సిన వారు.. అమ్మమ్మ, నాన్నమ్మో.. తాతయ్యల సంరక్షణలో ఉండాల్సి వస్తోంది.

మొన్న స్వాతి..

ఇటీవల అక్రమ సంబంధాల నెపంతో జరుగుతున్న హత్యలతో ఉమ్మడి పాలమూరు జిల్లా వణికుతోంది. మొన్నటికి మొన్న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన స్వాతి ఉదాంతం రాష్ట్ర స్థాయిలో చర్చకు దారి తీసింది. చాలా హ్యాపీగా సాగిపోతున్న సుధాకర్‌రెడ్డి, స్వాతి కుటుంబంలో రాజేష్ రూపంలో మృత్యువు చేరింది. ఇద్దరు పిల్లలతో సవ్యంగా సాగుతున్న సుధాకర్‌రెడ్డి కాపురంలో రాజేష్ యముడిలా మారిపోయాడు. స్వాతితో ఏర్పడ్డ అక్రమ సంబంధమే అతని ప్రాణాలు తీసింది. అంతేకాకుండా సినిమా తరహాలో సుధాకర్‌రెడ్డి స్థానంలోకి రాజేష్‌ను తీసుకురావాలనే స్వాతి ప్లాన్ బెడిసి కొట్టింది. ప్రియుడితో శారీరక సుఖం కోసం భర్త సుధాకర్‌రెడ్డి ప్రాణాలు తీసిన స్వాతి.. 'ఎవడు' సినిమా తరహాలో భర్త స్థానంలోకి రాజేష్‌ను తీసుకువచ్చేందుకు గొప్ప ప్లాన్ వేసింది. పోలీసుల విచారణలో తేలిన ఈ ప్లాన్‌తో అన్ని వర్గాలు నివ్వెరపోయాయి. భర్తను హత్య చేసిన స్వాతి.. హత్యకు సహకరించిన స్వాతి ప్రియుడు రాజేష్ ప్రస్తుతం జైళ్లో ఊచలు లెక్కిస్తున్నారు. కానీ.. స్వాతి పిల్లలు, తల్లిదండ్రులు మాత్రం ఈ లోకానికి తమ ముఖాలు చూపించలేకపోతున్నారు. అమాయకత్వం నిండిన పిల్లలు ఇప్పుడు తల్లిదండ్రులు లేని అనాథలయ్యారు. కనీ పెంచిన తల్లిదండ్రులు.. తమ బిడ్డ అని చెప్పుకునేందుకు కూడా సిగ్గు పడుతున్నారు. కనీసం బెయిల్ పిటీషన్‌కు కూడా ఎవరూ ముందుకు రావడం లేదంటే స్వాతిని ఎంత మేరకు అసహించుకుంటున్నారో అర్థమవుతోంది.

నేడు జ్యోతి..

ఇక తాజాగా జ్యోతి అంశం మళ్లీ చర్చకెక్కింది. గతేడాది అఖరి రోజున ప్రపంచం మొత్తం నిద్రకు దూరంగా ఉండి కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తుంటే.. జ్యోతి మాత్రం తన భర్తను శాశ్వత నిద్రలోకి పంపించింది. పాలమూరు జిల్లా అడ్డాకుల మండలానికి చెందిన నాగరాజు తన భార్య జ్యోతితో కలిసి కర్మాన్‌ఘాట్ ప్రాంతానికి వలస వెళ్లాడు. ఐదేండ్ల కిందట వివాహమైన వీరికి ఇద్దరు పిల్లలు. అయితే జ్యోతికి వివాహానికి ముందే నాచారానికి చెందిన కార్తీక్‌తో ప్రేమ వ్యవహారం సాగుతోందని పోలీసుల విచారణలో వెల్లడైంది. ఓ వైపు కార్తీక్‌తో ప్రేమ సాగిస్తూనే.. తల్లిదండ్రుల మందలింపుతో నాగరాజుతో వివాహనం చేసుకున్నది. అయితే వివాహమైన తర్వాత కూడా వీరి ప్రేమ కొనసాగింది. ఫలితంగా అక్రమ సంబంధానికి దారి తీసింది. పాపం.. ఇవేమీ తెలియని నాగరాజు.. ఎప్పటిలాగే గత నెల 30న ప్రియుడు కార్తీక్ కోసం భర్తకు స్పాట్ పెట్టింది. కట్టుకున్నోన్ని కాటికి పంపి ఇష్టపడ్డోడితో ఉండాలనే దుస్సాహసానికి ఒడిగట్టింది. తినే తిండిలో నిద్రమాత్రలు కలిపింది. ఇవేమీ తెలియక తిన్న నాగరాజు నిద్రమత్తులోకి జారుకోగానే.. ప్రియుడికి సమాచారమిచ్చి భర్తను మట్టుబెట్టింది. ఇది డిసెంబర్ 31న వెలుగులోకి వచ్చింది.

అక్రమ సంబంధం కోసమే..

ఇలాంటి కేసులు ఇటీవల ఎక్కువగా నమోదు అవుతున్నాయి. అక్రమ సంబంధాలతో భర్తను భార్య చంపడం.. భార్యను భర్త చంపడం ఇటీవల పెరుగుతున్నాయి. నిండు నూరేండ్లు కలిసి ఉంటామని బాసలు చేసి కట్టిన తాళి బంధం తెగిపోతోంది. జిల్లాలో ఇటీవల సంచలనం సృష్టించిన ఈ రెండు సంఘటనల్లో అక్రమ సంబంధాలే చిచ్చు పెట్టాయి. అర్థికంగా నిలదొక్కుకుని.. కష్టాలు లేకుండా సాగిపోతున్న జీవనం ఒక్కసారిగా జైలు గోడల మధ్యకు పోతోంది. అక్రమ సంబంధాల వ్యవహారంలో పోలీసులు, కోర్టులు ఎన్ని అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నా.. క్షణిక సుఖం వాటిని లెక్క చేయడం లేదు. మధ్యలో వచ్చిన వారి కోసం జీవితాంతం ఉండే తోడును తెంపేసుకుంటున్నారు.

ప్రియుడు కూడా చంపేస్తే..!

కట్టుకున్నోన్ని కాటికి పంపి ప్రియుడితో కలిసి బతుకుదామనుకునే వారు కూడా హత్యలతో జీవితాన్ని సాగిస్తున్నారు. గతంలో జిల్లా కేంద్రంలోని భగీరథ కాలనీలో ఇలాంటి కేసు నమోదైంది. ఇలాంటి కేసులు చూసినప్పుడైనా.. అక్రమ సంబంధాలతో ఆగమయ్యే వారు మారాలని సూచిస్తున్నారు. ఓ వ్యక్తి వివాహితతో అక్రమ సంబంధం పెట్టుకుని.. ఆమెను హైదరాబాద్ నుంచి జిల్లా కేంద్రంలోని భగీరథ కాలనీకి తీసుకొచ్చి కాపురం పెట్టాడు. అప్పటికే భార్యా పిల్లలున్న సదరు వ్యక్తి.. విజయలక్ష్మీ అనే వివాహితతో సహజీవనం చేస్తూ ఇక్కడ కాపురం పెట్టాడు. ఓ చిన్న గొడవతో విజయలక్ష్మీని అతి కిరాతకంగా నరికి చంపాడు. కట్టుకున్నోన్ని వదిలి ప్రియుడ్ని నమ్ముకుని వచ్చిన సదరు వివాహిత ప్రియుడి చేతిలో హత్యకు గురైంది. ఇలాంటి సంఘటనలతోనైనా అక్రమ సం బంధాలకు వెళ్లే పురుషుడైనా.. మహిళకైనా కనివిప్పు కలగాల్సిందే. అగ్నిసాక్షిగా తోడు, నీడగా ఉంటానని బాసలు చేసిన వారు.. అక్రమ సంబంధాలతో జీవితాలను వెళ్లదీయరనే విషయం గ్రహించాల్సిందే. ఎందుకంటే ఇలాంటి వ్యవహారాల్లో కన్నోళ్లు.. బంధువులు కూడా వారిని కనీసం దగ్గరకు తీయరు. అందరినీ.. అన్ని బంధాలను తెంపుకుని పోయిన వారిని చేరదీయాలంటే ఒకింత కష్టమే. లక్షలు ధారపోసి.. వివాహాలు చేసిన తర్వాత అందరినీ వదిలి క్షణిక సుఖం కోసం ప్రియుడ్ని నమ్మి వెళ్లిపోయిన వారు దాదాపుగా మధ్యలోనే తనువు చాలిస్తున్నారు. ఇలాంటి సంఘటనలతో ఇప్పటికైనా కనివిప్పు కలగాలి.





అనాథలను చూస్తున్నాం..

రోడ్డుపై అనాథలను చూస్తూ.. అయ్యో అంటూ బాధపడుతున్న సంఘటనలు చాలా చూస్తున్నాం. కానీ.. ఇప్పుడు చేజేతులారా వారి పిల్లలను అనాథలను చేస్తున్నారు. అక్రమ సంబంధాల మోజులో కన్న పిల్లలను అనాథలుగా చేయడమే కాకుండా.. కనీపెంచిన తల్లిదండ్రులకు గర్భశోకం మిగుల్చుతున్నారు. కానీ.. ఇప్పుడు వారు కన్నవారే అనాథలు గా మారుతున్నారు. బంధువర్గం మొత్తం వెలివేస్తున్నారు. ఓ స్వాతి, మరో జ్యోతి విషయంలో ఇది తేటతెల్లమైంది. కనీసం కన్నవారు కూడా వారిని కనికరించడం లేదు. తమ పరువు తీశారంటూ వారు బతుకుండగానే.. వారికి పిండాలు పెడుతున్నారు. కానీ.. వారి పిల్లల భవిష్యత్ మాత్రం ఆగమ్యగోచరమే అవుతోంది. హంతకురాలు.. హంతకుడు అనే ముద్ర పడిన తర్వాత పిల్లలు కూడా వారివద్ద ఉండేందుకు ఇష్టపడరు. ఊహ తెలియని వయస్సులో ఏం జరిగినా.. ఊహ తెలిసే సమయానికి తమ తల్లిదండ్రులు చేసిన ఈ ఘనకార్యాలు చరిత్ర పుస్తకాల్లో ఉంటాయి. అవి వారి పిల్లలను వెంటాడుతూనే ఉంటాయి. దారి తప్పిన సంఘటనలు ఇప్పుడు ఊహ తెలియని పిల్లలకు అప్పుడు గుచ్చుకుంటూనే ఉంటాయి.



నెట్టింట్లో చదువు



- ఒకే క్లిక్‌తో కోటి పుస్తకాలు కళ్ల ముందు..
- అన్ని రంగాల పుస్తకాలు పూర్తి ఉచితం..
- రూ.వేల ఖరీదు చేసే పుస్తకాలు ఇంటర్నెట్‌లో ప్రత్యక్షం..
- విద్యార్థులకు అందివచ్చిన వరం 'నేషనల్ డిజిటల్ లైబ్రరీ'

వనపర్తి డెస్క్ : ఏదైనా పుస్తకం అవసరమైతే గ్రంథాలయానికి పరుగులు పెట్టాల్సిన అవసరం ఇక లేదు. ఫోన్‌లో ఇంటర్నెట్ డేటా ఉంటే చాలు ఒక్క క్లిక్‌తో కావాల్సిన పుస్తకాలు కళ్లెదుటే ప్రత్యక్షమవుతున్నాయి. 'నేషనల్ డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా' పేరుతో ఇప్పుడు మన నెట్టింట్లో కోటి పుస్తకాలు కొలువై ఉన్నాయి. ఐఐటీ ఖరగ్‌పూర్ రూపొందించిన డిజిటల్ లైబ్రరీలో ఒకటో తరగతి నుంచి పీహెచ్‌డీ వరకు అవసరమైన అన్ని పుస్తకాలు రిఫరెన్స్‌తో సహా అందుబాటులో ఉన్నాయి. 'ndl.iitkgp.ac.in' వెబ్‌సైట్‌లో కోటి పుస్తకాలతో సిద్ధంగా ఉన్న నేషనల్ డిజిటల్ లైబ్రరీ మన కళ్ల ముందు ప్రత్యక్షం అవుతుంది.

ఇప్పుడంతా ఆన్‌లైన్ మహిమ..

ఇంట్లో కూర్చొని ఎన్నో పనులు చక్క పెట్టుకోగల్గుతున్నారు. ఈ రోజుల్లో చదువంటే కళాశాలలో, పాఠశాలల ఫీజులే కాదు పుస్తకాల ఖర్చు కూడా. వాటి ధరలు చూస్తే గుండె గుబేలు మనాల్సిందే. ప్రధానంగా ఇంజినీరింగ్, మెడిసిన్, మేనేజ్‌మెంట్, ఐఐటీ జేఈఈ, క్యాట్, నీట్, గేట్ ప్రిపరేషన్‌కు వాడే పుస్తకాల ధరలు వేలల్లో ఉంటున్నాయి. అంత ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నా ఒక్కోసారి అందుబాటులో ఉండవు. ఇలాంటి సమస్యలకు పరిష్కారం చూపేందుకు కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ ఐఐటీ ఖరంగ్‌పూర్‌తో కలిసి నేషనల్ డిజిటల్ లైబ్రరీని 2016 మే నెలలో తెరమీదకు తీసుకొచ్చింది. నేషనల్ డిజిటల్ లైబ్రరీ అందుబాటులోకి రావడంతో అన్ని పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు వరంగా మారింది. ఈ-బుక్స్, విద్యార్థులకు, ఉద్యోగార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటున్నాయి. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత తరగతుల వరకు అన్ని రకాలు పుస్తకాలు నేషనల్ డిజిటల్ లైబ్రరీలో అందుబాటులో ఉన్నాయి.

డిజిటల్ రూపు సంతరించుకున్న పుస్తకం..

సమాచారమే సంపాదనగా మారిన తరుణంలో అది ఏ రూపంలో దొరికినా దాన్ని విలువ అనంతం.. అంతటి విలువైన సమాచారం దొరికేది పుస్తకాల్లోనే.. ఒకప్పుడు ఊరూరా వెలిసిన గ్రంథాలయాలు, విద్యాలయాల్లోని గ్రంథాలయాల్లోను ఇవి దొరికేవి. ప్రస్తుతం లైబ్రరీల మనుగడే ప్రశ్నార్థకమైపోయింది. అక్కడక్కడ అందుబాటులో ఉన్న వాటిలో పుస్తకాలు అరకొరే. ఒక్కరు తీసుకెళ్లిన పుస్తకం మన చేతికి రావాలంటే అది మళ్లీ గ్రంథాలయానికి చేరే వరకు వేచి చూడాల్సిందే. ఇలాంటి ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపుతుంది. నేషనల్ డిజిటల్ లైబ్రరీ, కాలనుగుణంగా పుస్తకాలు కూడా డిజిటల్ రూపు సంతరించుకుంటున్నాయి. ఐఐటీ ఖరగ్‌పూర్ ఈ డిజిటల్ గ్రంథాలయంను రూపొందించింది. ఒకటో తరగతి నుంచి పీహెచ్‌డీ వరకు అవసరమైన పుస్తకాలన్నీ ఈ డిజిటల్ లైబ్రరీలో అందుబాటులో ఉన్నాయి. అయితే వాటిని చదువుకోవడానికి ఇంటర్నెట్ కనెక్షన్ ఉండాలి. వాటిలో ఏ పుస్తకం కావాలన్నా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లోనూ చదువుకోవచ్చు. వాటికి సంబంధించిన వీడియోలు, ఆడియోలు పొందే అవకాశం ఉంది. పీడీఎఫ్ కాపీల రూపంలోనూ భద్రపరుచుకోవచ్చు.

ప్రపంచంలోని సాహిత్యం ఒక్కచోటే..

నేషనల్ డిజిటల్ లైబ్రరీలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన సాహిత్య గ్రంథాలు సైతం అందుబాటులో ఉంచారు. కిడ్స్ రైమ్స్ మొదలు బిగ్ బ్యాగ్ థియరీ వరకు సమస్తం అందులో దొరుకుతాయి. అకాడమిక్ పుస్తకాలు, పోటీ పరీక్షలకు రాసే వారికి ఉపయోగపడే పుస్తకాలు ఉన్నాయి. ప్రతి అంశానికి సంబంధించిన పుస్తకాలను డిజిటలైజ్ చేసి ఈ గ్రంథాలయంలో అందుబాటులో ఉంచారు. దేశంలోని పలు విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలు, ప్రభుత్వ విభాగాలకు సంబంధించిన పుస్తకాలు ఇక్కడ చదువుకోవచ్చు. నేషనల్ రీసెర్చ్ వర్క్, దేశంలోని విద్యా మండలి అనుసరిస్తున్న వివిధ నమూనాలకు సంబంధించిన పుస్తకాలను ఇందులో పొందుపర్చారు. 70 పైగా భాషల్లోని పుస్తకాలను డిజిటలైజ్ చేశారు. లక్షల మంది ప్రముఖులు రాసిన సుమారు 3 లక్షల వ్యాసాలు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పలు భాషలకు సంబంధించిన ఆడియో లెక్చర్‌లు, వేల సంఖ్యలో ఉపన్యాసాలు, వెబ్ కోర్సులకు సంబంధించిన మెటీరియల్, పలు రకాలు నివేదికలు, కోర్టులు వెలువర్చిన ముఖ్యమైన తీర్పులు ఇలా వివిధ స్థాయిల వారికి అవసరమైన ప్రతి అంశాన్నీ ఈ లైబ్రరీలో భద్రపరిచారు.

స్మార్ట్ ఫోన్ల కోసం నేషనల్ డిజిటల్ యాప్

స్మార్ట్ ఫోన్ అందుబాటులోకి వచ్చాక ప్రపంచమంతా అరచేతికి వచ్చేసింది. స్మార్ట్‌ఫోనే యూజర్‌ల కోసం నేషనల్ డిజిటల్ యాప్ రూపొందించారు. దీంతో చేతిలో ఒక్క స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు ఏకంగా గ్రంథాలయంను మన వెంట తీసుకెళ్లినట్టే. పుస్తకాలు చదివినా, డౌన్‌లోడ్ చేసుకున్నా ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు. సాధారణ గ్రంథాలయం తరహాలో ఎలాంటి డిపాజిట్లు కట్టాల్సిన పని లేదు. అంతేకాదు మనకు కావాల్సిన పుస్తకాన్ని వెతుకునేందుకు సమయాన్ని వృథా చేయాల్సిన పనిలేదు. యాప్ ఓపెన్ చేస్తేచాలు కోరిన సమాచారాన్ని క్షణాల్లో చదువుకోవచ్చు.



పోచిగుట్టవద్ద ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న నిరంజన్‌రెడ్డి

- మిషన్ భగీరథ ద్వారా పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన నీరు
- వనపర్తికి 16 ఎంఎల్‌డీల నీటిని అందించేందుకు ప్రణాళికలు
- రూ.33 కోట్లతో పనులు ప్రారంభం
- ప్రతి మనిషికి 135 లీటర్ల శుద్ధమైన తాగునీరు సరఫరా
- అదనంగా మరో 5 వేల నూతన నల్లా కనెక్షన్లు
- రామన్‌పాడు పథకాలకు గుంపుగట్టు వద్ద అనుసంధానం
- మరో 4 వాటర్ ట్యాంకుల నిర్మాణం
- 2033 జనాభాకు అనుగుణంగా రూపకల్పన

శరవేగంగా..



వనపర్తి, నమస్తే తెలంగాణ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మిషన్ భగీరథ ద్వారా జిల్లా కేంద్రంలోని ప్రజలందరికీ తాగునీటిని అందించేందుకు అధికార యంత్రాంగం ఎంతో కృషి చేస్తున్నది. జనాభాకు అనుగుణంగా 16 ఎంఎల్‌డీల (మిలియన్ లీటర్స్ ఫర్ డే) శుద్ధమైన తాగునీటిని అందించేందుకు ప్రణాళిక రూపకల్పన చేసి, రూ.33కోట్లతో పనులను ప్రారంభించారు.

ప్రస్తుతం పట్టణ ప్రజలకు రామన్‌పాడు నుంచి రెండు తాగునీటి పథకాల ద్వారా నీటిని అందిస్తున్నారు. రామన్‌పాడు నుంచి పాత స్కీం, కొత్త స్కీం పథకాల కింద 12.5 ఎంఎల్‌డీల నీరు అందించాల్సి ఉంది. కానీ మోటార్ల మరమ్మతుల కారణంగా ప్రస్తుతం 9 ఎంఎల్‌డీల నీటిని అందించే పరిస్థితి కూడా లేకుండా పోయింది. పెరిగిన పట్టణ జనాభాకనుగుణంగా మిషన్ భగీరథ ద్వారా 16 ఎంఎల్‌డీల నీటిని అందించనున్నారు. 11 వాటర్ ట్యాంకులకు అదనంగా మరో 4 వాటర్ ట్యాంకులను నిర్మించనున్నారు. ప్రతి నల్లా కనెక్షన్‌కు మీటర్ కనెక్షన్ ఇచ్చి, ప్రతి మనిషి 135 లీటర్ల శుద్ధమైన తాగునీటిని అందించనున్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో రెండ్రోజుల కిందట పనులకు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే చిన్నారెడ్డి శంకుస్థాపన చేశారు.

18 లక్షల లీటర్ల సామర్థ్యంతో..

జిల్లా కేంద్రంలోని ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా 16 ఎంఎల్‌డీల నీటిని సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగానే 18 లక్షల లీటర్ల సామర్థ్యం ఉన్న వాటర్ ట్యాంకుల ఏర్పాటుకు పూనుకున్నారు. అయితే, ప్రస్తుతం పట్టణంలో తాగునీటిని అందించేందుకు పీర్లగుట్ట దగ్గర 7 లక్షలు, 6 లక్షల లీటర్ల సామర్థ్యంతో రెండు, పోచిగుట్ట దగ్గర 2 లక్షలవి రెండు, కేడీఆర్ అనూస్ నగర్ దగ్గర 6 లక్షలది ఒకటి, పాతకోట దగ్గర 2.30 లక్షలది, గాంధీ నగర్‌లో 5 లక్షలు, 2.30లక్షల లీటర్ల రెండు ట్యాంకులు, 4వ వార్డు వక్తంతండా దగ్గర 5 లక్షలు, చిట్యాల వైపు 9 లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకుల ద్వారా ప్రజలకు నీటిని అందిస్తున్నారు. అయితే మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు నీటిని అందించేందుకు పట్టణంలోని గుంపుగట్టు దగ్గర 18 లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకు, అదే విధంగా గాంధీనగర్ దగ్గర 12 లక్షలు, పోచిగుట్ట దగ్గర 5 లక్షలు, పీర్లగుట్ట దగ్గర 5 లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకులను అదనంగా నిర్మించనున్నారు. ఈ నాలుగు ట్యాంకులు పూర్తిచేసిన వెంటనే, మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని ప్రజలకు అందించనున్నారు. వాటికి సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

గుంపుగట్టు నుంచి నీటి సరఫరా..

పట్టణానికి కొత్తకోట మండలం గుంపుగట్టు దగ్గర ఉన్న సంపుద్వారా నీటిని అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. నీటిని సరఫరా చేసేందుకు ఇక్కడ ప్రత్యేకంగా సంపు నిర్మాణం చేపట్టారు. ఇక్కడి నుంచి పట్టణానికి 16 ఎంఎల్‌డీల నీటిని సరఫరా చేయనున్నారు. ఇప్పటికే సరఫరా అవుతున్న రామన్‌పాడుకు చెందిన రెండు తాగునీటి పథకాల పైప్‌లైనింగ్‌ను మిషన్ భగీరథకు చెందిన శుద్ధి నీటిని గుంపుగట్టు వద్ద అనుసంధానం చేస్తారు. ఆ తర్వాత పట్టణంలోని పాత, కొత్త వాటర్ ట్యాంకులకు నీటిని సరఫరా చేసి ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించనున్నారు.

కాగా, రామన్‌పాడు రెండు స్కీంల ద్వారా గుంపుగట్టుకు 12.5 ఎంఎల్‌డీల నీరు రావాల్సి ఉంది. కానీ మోటార్ల మరమ్మతులు, కాలం చెల్లిన పైపులు కావడంతో 9 ఎంఎల్‌డీల నీరు మాత్రమే గుంపుగట్టుకు చేరుతోంది. ఇందుకు గాను రూ.2కోట్ల 15 లక్షలతో రామన్‌పాడు పాత పథకం పంపుసెట్లను మరమ్మతులు చేయించారు. కొత్తస్కీం అనుకున్న మేర రమ్మతులు చేయిస్తే అనుకున్న మేర నీరు చేరుతోంది. కానీ మున్సిపాలిటీ నిధులు లేకపోవడంతో మిషన్ భగీరథ పథకం వారు మరమ్మతులు చేసేందుకు ముందుకొచ్చారు. రామన్‌పాడుకు నుంచి గుంపుగట్టుకు 12.5 ఎంఎల్‌డీల నీరు చేరితే, గుంపు గట్టు నుంచి 3.5 ఎంఎల్‌డీల నీటిని అనుసంధానం చేసి వనపర్తికి 16 ఎంఎల్‌డీల నీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకుని అధికారులు ముందుకు వెళుతున్నారు.

80 కి.మీ పైప్‌లైనింగ్..

శుద్ధమైన తాగునీటిని అందించేందుకు 80 కిలోమీటర్ల మేర పైప్‌లైనింగ్ అవసరమవుతుందని ప్రణాళికలు రూపొందించారు. అంతర్గత పైప్‌లైనింగ్‌కు వీటిని అనుసంధానం చేసి మిగిలిన ప్రాంతాల్లో కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేసి నీటిని సరఫరా చేయనున్నారు. 2011 జనాభా ప్రకారం పట్టణంలో 60,549 మంది జనాభా ఉండగా, ప్రస్తుతం 90 వేలకు చేరుకుంది. 2033 జనాభా ఆధారంగా నీటిని అందించేందుకు 16 ఎంఎల్‌డీల నీటిని అందించనున్నారు. పట్టణంలో ప్రస్తుతం 9,300 నల్లా కనెక్షన్‌లు ఉండగా మరో 5 వేలను కొత్తగా ఇవ్వనున్నారు. ప్రతి కనెక్షన్‌కు మీటర్ బిగించనున్నారు. 18 నెలల్లో పనులు పూర్తి చేయాలని ఆమోదం ఉండగా, ఏడాదిలోపే పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు.

ప్రజలకు శుద్ధమైన తాగునీరు..

మిషన్ భగీరథ ద్వారా జిల్లా కేంద్రంలోని ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించేందుకు పనులు ప్రారంభించాం. పీర్లగుట్ట, పోచిగుట్ట దగ్గర వాటర్ ట్యాంకుల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఏడాది లోగా పనులు పూర్తి చేసేందుకు వేగిరం చేస్తున్నాం. 16ఎంఎల్‌డీల నీటిని గుంపు గట్టు నుంచి రామన్‌పాడు పథకాలకు అనుసంధానం చేసి వనపర్తికి శుద్ధమైన తాగునీటిని అందించనున్నాం. ప్రతి మనిషికి 135 లీటర్ల శుద్ధమైన తాగునీరు అందిస్తాం.



- చంద్రశేఖర్, పబ్లిక్ హెల్త్ అధికారి, వనపర్తి

ఎగతాళి

- తాళి బంధం తెంపుకుంటున్నారు..
- కుటుంబాల్లో చిచ్చు పెడుతున్న అక్రమ సంబంధాలు
- కట్టుకున్నోన్ని.. కన్నోళ్లను వదిలి అఘాయిత్యాలు..
- చిరు ప్రాయంలోనే చిన్నారులపై ప్రభావం
- మొన్న స్వాతి.. నిన్న జ్యోతి
- హత్యల్లో సినిమాల ప్రభావం



నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ : ఇటీవల అక్రమ సంబంధాలతో భర్తలను కడతేరుస్తున్న సంఘటనలు ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎక్కువయ్యాయి. ఇలాంటి సంఘటనలతో మహిళా లోకం ఓ వైపు తలదించుకుంటూనే ఉంది. అక్కడక్కడ ఇలాంటి సంఘటనలతో ఇబ్బందుల పాలవుతున్నారు.

కట్టుకుని.. కాపురం చేసి..!

జీవితాంతం తోడు.. నీడగా బతుకుతామని అగ్నిసాక్షిగా ప్రమాణాలు చేసి ఒక్కటవుతున్న జంటలు మధ్యలోనే తనువు చాలించుకుంటున్నారు. మధ్యలో వచ్చే కొత్త స్నేహితులు.. కట్టుకున్నోన్ని కాటికి పంపేంత లోతుగా అక్రమ సంబంధాలు దారి తీస్తున్నాయి. అక్రమ సంబంధాల నెపంతో భార్యలను హత్య చేసే సంఘటనలు కూడా అనేకం ఉంటున్నాయి. భర్తల చేతిలో హత్యలకు గురవుతున్న మహిళల్లో దాదాపు కేసులన్నీ ఇవే ఉంటున్నాయి. కానీ ఇటీవల కేసులు తారుమారవుతున్నాయి. భార్యభర్తల మధ్య చిచ్చు పెడుతున్న అక్రమ సంబంధాలు హత్యలకు దారి తీస్తున్నాయి. ప్రియుళ్లతో కలిసి భర్తలను హతమారుస్తున్నారు. కొంతమంది భర్తను, పిల్లలను వదిలేసి మధ్యలో వచ్చిన ప్రియుడితో కలిసి వెళ్లిపోతున్నారు. కానీ.. మరికొందరు ఏకంగా భర్తలను పరలోకానికే పంపిస్తున్నారు.

తల్లడిల్లుతున్న పసిప్రాణాలు..

అమ్మానాన్న ఒడిలో అల్లారుముద్దుగా ఆడుకోవాల్సిన పసి హృదయాలు తల్లడిల్లుతున్నాయి. అంతేకాదు.. నిందుతుల తల్లిదండ్రులకు సైతం పుట్టెడు శోకాన్ని మిగుల్చుతున్నాయి. నలుగురిలో తలెత్తుకోలేక బతుకలేక పోతున్నారు. ఆయ్యో.. భర్తను చంపింది మీ బిడ్డేనా.. అనే మాటలతో బతికుండగానే చచ్చిపోతున్నారు. ఇక అగ్నిసాక్షిగా ఒక్కటైన జంటకు పుట్టిన పసి హృదయాలు చిన్నతనంలోనే అతిపెద్ద షాక్ తింటున్నారు. నాన్న ఎక్కడున్నాడో తెలియదు.. అమ్మ పోలీసుల మధ్య.. ఉక్కు సంకెళ్లతో ఎందుకుందో తెలిసీ తెలియక తల్లడిల్లుతున్నారు. చిరుప్రాయంలో వృద్ధుల మధ్య పెరుగుతున్నారు. అమ్మానాన్నతో ఉండాల్సిన వారు.. అమ్మమ్మ, నాన్నమ్మో.. తాతయ్యల సంరక్షణలో ఉండాల్సి వస్తోంది.

మొన్న స్వాతి..

ఇటీవల అక్రమ సంబంధాల నెపంతో జరుగుతున్న హత్యలతో ఉమ్మడి పా లమూరు జిల్లా వణికుతోంది. మొన్నటికి మొన్న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన స్వాతి ఉ దాంతం రాష్ట్ర స్థాయిలో చర్చకు దారి తీసింది. చా లా హ్యాపీగా సాగిపోతున్న సుధాకర్‌రెడ్డి, స్వాతి కు టుంబంలో రాజేష్ రూపంలో మృత్యువు చేరింది. ఇద్దరు పిల్లలతో సవ్యంగా సాగుతున్న సుధాకర్‌రెడ్డి కాపురంలో రాజేష్ యముడిలా మారిపోయాడు. స్వాతితో ఏర్పడ్డ అక్రమ సంబంధమే అతని ప్రాణాలు తీసింది. అంతేకాకుండా సినిమా తరహాలో సుధాకర్‌రెడ్డి స్థానంలోకి రాజేష్‌ను తీసుకురావాలనే స్వాతి ప్లాన్ బెడిసికొట్టింది. ప్రియుడితో శారీరక సుఖం కోసం భర్త సుధాకర్‌రెడ్డి ప్రాణాలు తీసిన స్వాతి.. 'ఎవడు' సినిమా తరహాలో భర్త స్థానంలోకి రాజేష్‌ను తీసుకువచ్చేందుకు గొప్ప ప్లాన్ వేసింది. పోలీసుల విచారణలో తేలిన ఈ ప్లాన్‌తో అన్ని వర్గా లు నివ్వెరపోయాయి. భర్తను హత్య చేసిన స్వాతి.. హత్యకు సహకరించిన స్వాతి ప్రియుడు రాజేష్ ప్రస్తుతం జైల్లో ఊచలు లెక్కిస్తున్నారు. కానీ.. స్వాతి పిల్లలు, తల్లిదండ్రులు మా త్రం ఈ లోకానికి తమ ముఖాలు చూపించలేకపోతున్నారు. అమాయకత్వం నిండిన పిల్లలు ఇప్పుడు తల్లిదండ్రులు లేని అనాథలయ్యారు. కనీ పెంచిన తల్లిదండ్రులు.. తమ బిడ్డ అని చెప్పుకునేందుకు కూడా సిగ్గు పడుతున్నారు. కనీసం బెయిల్ పిటీషన్‌కు కూడా ఎవరూ ముందుకు రావడం లేదంటే స్వాతిని ఎంత మేరకు అసహించుకుంటున్నారో అర్థమవుతోంది.

నేడు జ్యోతి..

ఇక తాజాగా జ్యోతి అంశం మళ్లీ చర్చకెక్కింది. గతేడాది అఖరి రోజున ప్రపంచం మొత్తం నిద్రకు దూరంగా ఉండి కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తుంటే.. జ్యోతి మాత్రం తన భర్తను శాశ్వత నిద్రలోకి పంపించింది. పాలమూరు జిల్లా అడ్డాకుల మండలానికి చెందిన నాగరాజు తన భార్య జ్యోతితో కలిసి కర్మాన్‌ఘాట్ ప్రాంతానికి వలస వెళ్లాడు. ఐదేండ్ల కిందట వివాహమైన వీరికి ఇద్దరు పిల్లలు. అయితే జ్యోతికి వివాహానికి ముందే నాచారానికి చెందిన కార్తీక్‌తో ప్రేమ వ్యవహారం సాగుతోందని పోలీసుల విచారణలో వెల్లడైంది. ఓ వైపు కార్తీక్‌తో ప్రేమ సాగిస్తూనే.. తల్లిదండ్రుల మందలింపుతో నాగరాజుతో వివాహం చేసుకున్నది. అయితే వివాహమైన తర్వాత కూడా వీరి ప్రేమ కొనసాగింది. ఫలితంగా అక్రమ సంబంధానికి దారి తీసింది. పాపం.. ఇవేమీ తెలియని నాగరాజు.. ఎప్పటిలాగే గత నెల 30న ప్రి యుడు కార్తీక్ కోసం భర్తకు స్పాట్ పెట్టింది. కట్టుకున్నోన్ని కాటికి పంపి ఇష్టపడ్డోడితో ఉండాలనే దుస్సాహసానికి ఒడిగట్టింది. తినే తిండిలో నిద్రమాత్రలు కలిపింది. ఇవేమీ తెలియక తిన్న నాగరాజు నిద్రమత్తులోకి జారుకోగానే.. ప్రియుడికి సమాచారమిచ్చి భర్తను మట్టుబెట్టింది. ఇది డిసెంబర్ 31న వెలుగులోకి వచ్చింది.

అక్రమ సంబంధం కోసమే..

ఇలాంటి కేసులు ఇటీవల ఎక్కువగా నమోదు అవుతున్నాయి. అక్రమ సంబంధాలతో భర్తను భార్య చంపడం.. భార్యను భర్త చంపడం ఇటీవల పెరుగుతున్నాయి. నిండు నూరేండ్లు కలిసి ఉంటామని బాసలు చేసి కట్టిన తాళి బంధం తెగిపోతోంది. జిల్లాలో ఇటీవల సంచలనం సృష్టించిన ఈ రెండు సంఘటనల్లో అక్రమ సంబంధాలే చిచ్చు పెట్టాయి. అర్థికంగా నిలదొక్కుకుని.. కష్టాలు లేకుండా సాగిపోతున్న జీవనం ఒక్కసారిగా జైలు గోడల మధ్యకు పోతోంది. అక్రమ సంబంధాల వ్యవహారంలో పోలీసులు, కోర్టులు ఎన్ని అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నా.. క్షణిక సుఖం వాటిని లెక్క చేయడం లేదు. మధ్యలో వచ్చిన వారి కోసం జీవితాంతం ఉండే తోడును తెంపేసుకుంటున్నారు.

ప్రియుడు కూడా చంపేస్తే..!

కట్టుకున్నోన్ని కాటికి పంపి ప్రియుడితో కలిసి బతుకుదామనుకునే వారు కూడా హత్యలతో జీవితాన్ని సాగిస్తున్నారు. గతంలో జిల్లా కేంద్రంలోని భగీరథ కాలనీలో ఇలాంటి కేసు నమోదైంది. ఇలాంటి కేసులు చూసినప్పుడైనా.. అక్రమ సంబంధాలతో ఆగమయ్యే వారు మారాలని సూచిస్తున్నారు. ఓ వ్యక్తి వివాహితతో అక్రమ సంబంధం పెట్టుకుని.. ఆమెను హైదరాబాద్ నుంచి జిల్లా కేంద్రంలోని భగీరథ కాలనీకి తీసుకొచ్చి కాపురం పెట్టాడు. అప్పటికే భార్యా పిల్లలున్న సదరు వ్యక్తి.. విజయలక్ష్మీ అనే వివాహితతో సహజీవనం చేస్తూ ఇక్కడ కాపురం పెట్టాడు. ఓ చిన్న గొడవతో విజయలక్ష్మీని అతి కిరాతకంగా నరికి చంపాడు. కట్టుకున్నోన్ని వదిలి ప్రియుడ్ని నమ్ముకుని వచ్చిన సదరు వివాహిత ప్రియుడి చేతిలో హత్యకు గురైంది. ఇలాంటి సంఘటనలతోనైనా అక్రమ సం బంధాలకు వెళ్లే పురుషుడైనా.. మహిళకైనా కనివిప్పు కలగాల్సిందే. అగ్నిసాక్షిగా తోడు, నీడగా ఉంటానని బాసలు చేసిన వారు.. అక్రమ సంబంధాలతో జీవితాలను వెళ్లదీయరనే విషయం గ్రహించాల్సిందే. ఎందుకంటే ఇలాంటి వ్యవహారాల్లో కన్నోళ్లు.. బంధువులు కూడా వారిని కనీసం దగ్గరకు తీయరు. అందరినీ.. అన్ని బంధాలను తెంపుకుని పోయిన వారిని చేరదీయాలంటే ఒకింత కష్టమే. లక్షలు ధారపోసి.. వి వాహాలు చేసిన తర్వాత అందరినీ వదిలి క్షణిక సుఖం కోసం ప్రియుడ్ని నమ్మి వెళ్లిపోయిన వారు దాదాపుగా మధ్యలోనే తనువు చాలిస్తున్నారు. ఇలాంటి సంఘటనలతో ఇప్పటికైనా కనివిప్పు కలగాలి.

అనాథలను చూస్తున్నాం..

రోడ్డుపై అనాథలను చూస్తూ.. ఆయ్యో అంటూ బాధపడుతున్న సంఘటనలు చాలా చూస్తున్నాం. కానీ.. ఇప్పుడు చేజేతులారా వారి పిల్లలను అనాథలను చేస్తున్నారు. అక్రమ సంబంధాల మోజులో కన్న పిల్లలను అనాథలుగా చేయడమే కాకుండా.. కనీపెంచిన తల్లిదండ్రులకు గర్భశోకం మిగుల్చుతున్నారు. కానీ.. ఇప్పుడు వారు కన్నవారే అనాథలు గా మారుతున్నారు. బంధువర్గం మొత్తం వెలివేస్తున్నారు. ఓ స్వాతి, మరో జ్యోతి విషయంలో ఇది తేటతెల్లమైంది. కనీసం కన్నవారు కూడా వారిని కనికరించడం లేదు. తమ పరువు తీశారంటూ వారు బతుకుండగానే.. వారికి పిండాలు పెడుతున్నారు. కానీ.. వారి పిల్లల భవిష్యత్ మాత్రం ఆగమ్యగోచరమే అవుతోంది. హంతకురాలు.. హంతకుడు అనే ముద్ర పడిన తర్వాత పిల్లలు కూడా వారివద్ద ఉండేందుకు ఇష్టపడరు. ఊహ తెలియని వయస్సులో ఏం జరిగినా.. ఊహ తెలిసే సమయానికి తమ తల్లిదండ్రులు చేసిన ఈ ఘనకార్యాలు చరిత్ర పుస్తకాల్లో ఉంటాయి. అవి వారి పిల్లలను వెంటాడుతూనే ఉంటాయి. దారి తప్పిన సంఘటనలు ఇప్పుడు ఊహ తెలియని పిల్లలకు అప్పుడు గుచ్చుకుంటూనే ఉంటాయి.









నెట్టింట్లో చదువు



- ఒకే క్లిక్‌తో కోటి పుస్తకాలు కళ్ల ముందు..
- అన్ని రంగాల పుస్తకాలు పూర్తి ఉచితం..
- రూ.వేల ఖరీదు చేసే పుస్తకాలు ఇంటర్నెట్‌లో ప్రత్యక్షం..
- విద్యార్థులకు అందివచ్చిన వరం 'నేషనల్ డిజిటల్ లైబ్రరీ'

వనపర్తి డెస్క్ : ఏదైనా పుస్తకం అవసరమైతే గ్రంథాలయానికి పరుగులు పెట్టాల్సిన అవసరం ఇక లేదు. ఫోన్‌లో ఇంటర్నెట్ డేటా ఉంటే చాలు ఒక్క క్లిక్‌తో కావాల్సిన పుస్తకాలు కళ్లెదుటే ప్రత్యక్షమవుతున్నాయి. 'నేషనల్ డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా' పేరుతో ఇప్పుడు మన నెట్టింట్లో కోటి పుస్తకాలు కొలువై ఉన్నాయి. ఐఐటీ ఖరగ్‌పూర్ రూపొందించిన డిజిటల్ లైబ్రరీలో ఒకటో తరగతి నుంచి పీహెచ్‌డీ వరకు అవసరమైన అన్ని పుస్తకాలు రిఫరెన్స్‌తో సహా అందుబాటులో ఉన్నాయి. 'ndl.iitkgp.ac.in' వెబ్‌సైట్‌లో కోటి పుస్తకాలతో సిద్ధంగా ఉన్న నేషనల్ డిజిటల్ లైబ్రరీ మన కళ్ల ముందు ప్రత్యక్షం అవుతుంది.

ఇప్పుడంతా ఆన్‌లైన్ మహిమ..

ఇంట్లో కూర్చొని ఎన్నో పనులు చక్క పెట్టుకోగల్గుతున్నారు. ఈ రోజుల్లో చదువంటే కళాశాలలో, పాఠశాలల ఫీజులే కాదు పుస్తకాల ఖర్చు కూడా. వాటి ధరలు చూస్తే గుండె గుబేలు మనాల్సిందే. ప్రధానంగా ఇంజినీరింగ్, మెడిసిన్, మేనేజ్‌మెంట్, ఐఐటీ జేఈఈ, క్యాట్, నీట్, గేట్ ప్రిపరేషన్‌కు వాడే పుస్తకాల ధరలు వేలల్లో ఉంటున్నాయి. అంత ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నా ఒక్కోసారి అందుబాటులో ఉండవు. ఇలాంటి సమస్యలకు పరిష్కారం చూపేందుకు కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ ఐఐటీ ఖరంగ్‌పూర్‌తో కలిసి నేషనల్ డిజిటల్ లైబ్రరీని 2016 మే నెలలో తెరమీదకు తీసుకొచ్చింది. నేషనల్ డిజిటల్ లైబ్రరీ అందుబాటులోకి రావడంతో అన్ని పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు వరంగా మారింది. ఈ–బుక్స్, విద్యార్థులకు, ఉద్యోగార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటున్నాయి. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత తరగతుల వరకు అన్ని రకాలు పుస్తకాలు నేషనల్ డిజిటల్ లైబ్రరీలో అందుబాటులో ఉన్నాయి.

డిజిటల్ రూపు సంతరించుకున్న పుస్తకం..

సమాచారమే సంపాదనగా మారిన తరుణంలో అది ఏ రూపంలో దొరికినా దాన్ని విలువ అనంతం.. అంతటి విలువైన సమాచారం దొరికేది పుస్తకాల్లోనే.. ఒకప్పుడు ఊరూరా వెలిసిన గ్రంథాలయాలు, విద్యాలయాల్లోని గ్రంథాలయాల్లోను ఇవి దొరికేవి. ప్రస్తుతం లైబ్రరీల మనుగడే ప్రశ్నార్థకమైపోయింది. అక్కడక్కడ అందుబాటులో ఉన్న వాటిలో పుస్తకాలు అరకొరే. ఒక్కరు తీసుకెళ్లిన పుస్తకం మన చేతికి రావాలంటే అది మళ్లీ గ్రంథాలయానికి చేరే వరకు వేచి చూడాల్సిందే. ఇలాంటి ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపుతుంది. నేషనల్ డిజిటల్ లైబ్రరీ, కాలనుగుణంగా పుస్తకాలు కూడా డిజిటల్ రూపు సంతరించుకుంటున్నాయి. ఐఐటీ ఖరంగ్‌పూర్ ఈ డిజిటల్ గ్రంథాలయంను రూపొందించింది. ఒకటో తరగతి నుంచి పీహెచ్‌డీ వరకు అవసరమైన పుస్తకాలన్నీ ఈ డిజిటల్ లైబ్రరీలో అందుబాటులో ఉన్నాయి. అయితే వాటిని చదువుకోవడానికి ఇంటర్నెట్ కనెక్షన్ ఉండాలి. వాటిలో ఏ పుస్తకం కావాలన్నా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లోనూ చదువుకోవచ్చు. వాటికి సంబంధించిన వీడియోలు, ఆడియోలు పొందే అవకాశం ఉంది. పీడీఎఫ్ కాపీల రూపంలోనూ భద్రపరుచుకోవచ్చు.

ప్రపంచంలోని సాహిత్యం ఒక్కచోటే..


నేషనల్ డిజిటల్ లైబ్రరీలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన సాహిత్య గ్రంథాలు సైతం అందుబాటులో ఉంచారు. కిడ్స్ రైమ్స్ మొదలు బిగ్ బ్యాగ్ థియరీ వరకు సమస్తం అందులో దొరుకుతాయి. అకాడమిక్ పుస్తకాలు, పోటీ పరీక్షలకు రాసే వారికి ఉపయోగపడే పుస్తకాలు ఉన్నాయి. ప్రతి అంశానికి సంబంధించిన పుస్తకాలను డిజిటలైజ్ చేసి ఈ గ్రంథాలయంలో అందుబాటులో ఉంచారు. దేశంలోని పలు విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలు, ప్రభుత్వ విభాగాలకు సంబంధించిన పుస్తకాలు ఇక్కడ చదువుకోవచ్చు. నేషనల్ రీసెర్చ్ వర్క్, దేశంలోని విద్యామండలి అనుసరిస్తున్న వివిధ నమూనాలకు సంబంధించిన పుస్తకాలను ఇందులో పొందుపర్చారు. 70 పైగా భాషల్లోని పుస్తకాలను డిజిటలైజ్ చేశారు. లక్షల మంది ప్రముఖులు రాసిన సుమారు 3 లక్షల వ్యాసాలు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పలు భాషలకు సంబంధించిన ఆడియో లెక్చర్‌లు, వేల సంఖ్యలో ఉపన్యాసాలు, వెబ్ కోర్సులకు సంబంధించిన మెటీరియల్, పలు రకాలు నివేదికలు, కోర్టులు వెలువర్చిన ముఖ్యమైన తీర్పులు ఇలా వివిధ స్థాయిల వారికి అవసరమైన ప్రతి అంశాన్నీ ఈ లైబ్రరీలో భద్రపరిచారు.

స్మార్ట్ ఫోన్ల కోసం నేషనల్ డిజిటల్ యాప్

